విడిప్రతి ౧ అణా

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ 10721 అక్టోబరు 3 వ తేదీ 1935 గురువారము అర్ధ సం॥ చందా రూ. ౩

సంపుటము ౧౦. | త్రూపుబజారు, హైదరాబాదు - దక్కన్. | సంచిక ౭౧.

శా. శ. ౧౮౫౭ శ్రీ యువ సం॥ ఆశ్వీయుజ శు॥ ౭ గురువారము. ౨౭ అర్జా ౧౩౪౪ ఫ.

మైసూరురాజ్యములో ఆంధ్రోద్యమము!

విచారణసంఘ పర్యటనము

శ్రీ కె. చెంగలరాయరెడ్డి, పామిడి సుబ్బరామశెట్టిగార్ల నాయకత్వము

వసర్ల శ్రీరామ నృసింహంపంతులుగారు

ప్రధానకార్యదర్శి—ఆంధ్రమహాసభ

హిందూస్థానీ (ఉర్దూ) భాషయు, తమిళభాషయు ఏదియైనను తెలుగుతో పాటైనను మాతృభాషగా నేర్పుదురు. రాష్ట్రములో 5708 ప్రాథమిక పాఠశాలలలోను ఒక్కటియైనను తెలుగు బోధించునది లేదు. కాని హిందూస్థానీ నేర్పు పాఠశాలలు రమారమి అయిదువందలున్నవి. శుద్ధాంధ్ర భూమియగు కోలారు జిల్లాలో 4 1/2 లక్షల తెలుగు మాటలాడెదరు. 50 వేలు హిందూస్థానీని నేర్పు పాఠశాలలును, మిగతవి కన్నడము నేర్పు విద్యాలయములును యున్నవి. మాధ్యమిక పాఠశాలల మొత్తము 292. అందులో 257 కన్నడము నేర్పునవి. 30 హిందూస్థానీ. 4 తమిళము, ఒకటి కేవలము ఆంగ్లము. వాటిలో కూడ తెలుగునకు స్థానము లేదు. మొత్తము 40 ఉన్నత పాఠశాలలలో మూడింటిలో మాత్రము తెలుగు నేర్పెదరు. అన్ని కళాశాలలలోను తెలుగు యున్నది. ప్రాథమిక మాధ్యమిక పాఠశాలలలో తెలుగును అభ్యసించకుండ హఠాత్తుగా ఉన్నత తరగతులలోను, కళాశాలలలోను తెలుగు తీసికొనుట ఎట్లో తెలియదు.

ప్రపంచములో ప్రతి ప్రభుత్వమునకును కనీసము ప్రాథమిక విద్య పూర్తియగు వరకును విద్యార్థి మాతృభాషలో బోధనము గరపుట విధియైయున్నది. మద్రాసు, బొంబాయిరాష్ట్ర ప్రభుత్వములవారు తమ పరిపాలనలో వివిధ ప్రాంతములందు ఆయాదారు భాషలలో విద్య గరపుచున్నారు. గనుక మైసూరు దర్బారువారు వారి ఆంధ్ర ప్రజలయొక్క కష్టములను నా లింపవలసి యున్నది. పరిస్థితి ఇట్లుండ ఆంధ్రులు తమ మాతృభాషను మరచిపోవుటగాని, విడిచి వేయుటగాని చేయుదురనుట అసాధ్యము. చదువను వ్రాయను తెలియకుండ తమభాషను నాగరికముగ చేయుటకును వారు సహింపరు. అందుచేత వారి భాషాభివృద్ధికై మైసూరు రాష్ట్రాంధ్రులు పూనుకొనవలసి యున్నది. అయితే కన్నడము చదివినను ఆంధ్రులలో మహా మహులుగలరు. లోక విఖ్యాతిగాంచిన సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యగారు (ములికినాటి బ్రాహ్మణుడు) దివానుగనుండెను. వారి తమ్ముడు రామచంద్రరావుగారు హైకోర్టు జడ్జి పని చేసెను. కే. శే. సి. వి. నంజుండయ్య ప్రభుత్వసభ్యుడుగా నుండెను. మైసూరు రాజ్య పితామహ బిరుదాంకితుడు కీ. శే. వెంకటకృష్ణయ్య (ములనాటి బ్రాహ్మణుడు) రాష్ట్రములో గొప్ప విజ్ఞానక ప్రబోధము గావించెను. ప్రస్తుతము దివాను తర్వాత హోదాగలిగిన శ్రీ న్యాయపతి మాధవరావు పంతులుగారు (రాజమహేంద్రవర నివాసి) ఆంధ్రుడు. వీరుగాక అనేకమంది పెద్ద యుంజనీర్లు, విద్యాశాఖాధికార్లు మున్నగు ఉద్యోగియు లున్నతి పదవులలో నున్నారు. కాని వారికి "నే నాంధ్రుడను" "నా ఆంధ్రజాతి" "నా మాతృభాష" అను అభిమానోద్రేకము కలుగలేదు. ఆంధ్ర కర్ణాటక భాషలయొక్క సన్నిహితత్వము చేత నా ఉద్రేకపు భావమని సందేహము కలుగుచుండును.

నిరుటిసంవత్సరము నేను మైసూరు రాష్ట్రము నిడదిలి కొలదినెలలు అచటి ఆంధ్రుల స్థితిని గూర్చి పరిశోధన గావించితిని. ఆంధ్ర ప్రముఖులలో కొందరు ఆంధ్రోద్యమమును ప్రారంభింపవలెనని వారు ప్రోత్సాహమునిచ్చియుండిరి.

To Let.

సాకకులు ముందుగా ఆంధ్ర దేశము వేరు, ఆంధ్రరాష్ట్రము వేరుయని తెలిసికొనవలెను. బ్రిటిషు ప్రాంతములోని విశాఖపట్టణం [గంజాంజిల్లా మనకు పోయినది], తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణ, గుంటూరు, నెల్లూరు, చిత్తూరు, అనంతపురము, కడప, కర్నూలు, బళ్లారి (యీజిల్లాలో సగము) జిల్లాలు ఆంధ్రరాష్ట్ర మనబడును. ఆంధ్ర రాష్ట్రము, తెలంగాణము ౯ జిల్లాలు, మైసూరు రాజ్యములో కోలారుజిల్లాయును, మరియు బెంగుళూరు, తుంకూరు, చిత్రదుర్గము జిల్లాలలో కొన్ని భాగములును కలిసి ఆంధ్రదేశమనబడును. రాజకీయముగ ఆంధ్రావని మూడు పరిపాలనలలో విడిపోయినది. బొంబాయి రాష్ట్ర మంత్రియగు కంబ్లీగారు (కన్నడుడు) యీమధ్య ఒక మైసూరుపట్టణములో తన కిచ్చిన సన్మానమునకు ప్రత్యుత్తర మిచ్చుచు యిట్లనిరి. "మనము రాజకీయముగ విభాగింపబడినను, కర్నాటకులు బొంబాయిరాష్ట్రములోనున్నను, మైసూరురాజ్యములోనున్నను, హైదరాబాదు రాజ్యములోనున్నను అందరిని బంధించుచున్నది మనమాతృభాషయగు కన్నడమనుటను మరవరాదు. పరిపాలనా సమస్యలనుగురించికాక యితరసాంఘిక సారస్వతాది విషయములన్నిటిలోను కర్నాటకజాతియంతయు ఒకటియే." అనగా ఆంధ్ర దేశమువలెనే కర్ణాట దేశము గూడ మూడు నాలుగు రాష్ట్రములలో విడిపోవుటచేత కన్నడులును వారి జాతీయాభివృద్ధికై ప్రయత్నములు చేయుచున్నారు. ఆంధ్రరాష్ట్రములోని 11 జిల్లాలను ఏకముగ ప్రత్యేక పరిపాలనారాష్ట్రముగా చేయవలెనని 1913 సంవత్సర గుంటూరుజిల్లా బాపట్లనగరమున పూర్వప్రభుత్వ మంత్రియైన శ్రీ॥ శే॥ సర్ బి. ఎన్. శర్మగారి అధ్యక్షతక్రింద ప్రథమాంధ్రమహాసభ జరిగించియుండిరి. నాటినుండియు ఆంధ్రమహాసభవారు ఆంధ్రోద్యమమును సాగించుచున్నారు. తెలంగాణములో ఆంధ్రనాయకులందరును కేంద్రీకరణదీక్షతో ఆంధ్రోద్యమము నెట్లు సాగించుచున్నది నేను వివరింపనక్కరలేదు.

ఇక మైసూరురాజ్యములోనున్న ఆంధ్రభూమిలో తెలుగువారి స్థితిగతులను మనము విచారింతము. ఈరాష్ట్రములోని ఆంధ్రులసంఖ్య 10 లక్షల 31 వెయ్యికలదు. వారు మైసూరుసీమలోనికి వలస పోయినవారనుకొనుటతప్పు. వలసిన మైసూరురాజ్యము మూడునాలుగువందల సంవత్సరములక్రింద ఏర్పడియుండెను. ఎప్పుడెప్పుడేమి పరిపాలనలు భేదించినను ఆంధ్రసీమంతయు ఒకటియేయని మరువరాదు. కోలారు జిల్లాయంతయు శుద్ధతెలుగుభూమి. తుంకూరుజిల్లాలోని పావగడ తాలూకా నత్తిమేనుదుర్గము, బెంగుళూరు, తుంకూరు, చిత్రదుర్గం జిల్లాలో చాలభాగములు ఆంధ్రమునకు చెందినవి. [illegible] ప్రాంతములుగా నున్నవి. రాజ్యములో మొత్తము జనసంఖ్య 66 లక్షలు. 57 లక్షల, 45 లక్షల 93 వేలు కన్నడము మాటలాడెదరు. అనగా ఆంధ్రులు [illegible] [illegible] [illegible]

నుకొందరు తెలుగువారు "మా మైసూరు రాజ్యములో ఆంధ్ర కర్నాట భేదములు లేక మాకు ఒక్కటే పరిపాలనము సాగుచున్నది. మేము తెలుగువారమని ప్రారంభించినచో మాయుద్యోగములలో వ్యత్యాసములు కలుగవచ్చు" ననిరి. ఇట్టివారిలో ఉద్యోగ మమకారము గలవారు విశేషముగ నుండిరి. కోలారుపట్టణములో ఒక ఆంధ్రకవీశ్వరుని సందర్శించితిని. నా ప్రచార విషయములు తెలియగానే అతడు "ఆంధ్ర పరిస్థితి యింతటితో మైసూరురాజ్యములో స్వస్తి చెప్పవలసినదేనా" యని చింతించుచుండిరి. "నాయనా! మాతృభారతిని యుద్ధరించుటకై దయ చేసితివా!" అని కన్నులలో నీరు నిండ తెలిపిరి. "ఈరాష్ట్రములో కన్నడము తప్ప యితరభాషలకు చోటులేదు" నిరి. హిందూస్థానీ నెందులకు ప్రోత్సహించుచున్నారని నేను వారిని ప్రశ్నించితిని. "ముసల్మానులకొరకు" అని వారు నాకు సమాధానమిచ్చిరి. భాషావిషయములో హిందూ ముసల్మాను మతభేదము లేదేకదా? ప్రత్యుత్తర మీయ లేకపోయిరి. పర్యటనాన మేమనగా ఉద్యోగాధికారులు కలవారికొరకు ఎక్కడ తప్ప ఆంధ్రులందరికిని తమ భాషాభివృద్ధిని గురించి అభిమానమున్నది.

మైసూరు రాజ్యములో ఆంధ్రోద్యమమును సాగించుటకు నాయుద్దరు ప్రముఖులగు అనాయకులు లభించిరి. అందులో ఒకరు శ్రీ. చెంగలరాయరెడ్డిగారు. వీరు న్యాయశాస్త్రములో పట్టభద్రులు. వయస్సు 34 సం॥లు. కోలారు జిల్లా బోర్డు అధ్యక్షులు. మైసూరు శాసనసభా సభ్యులు. మైసూరురాష్ట్ర రైతుసంఘాధ్యక్షులు. చిన్నవయస్సునందే రెడ్డిగారు చిన్నపదవులలోనుండుటవలన వీరిసామర్థ్యత తెలియదగును. రెడ్డిగారు ఆంధ్రోద్యమాభివృద్ధికిగాను సర్వవిధముల సహాయము చేసెదమని వాగ్దానమునిచ్చిరి. రెండవవారు పామిడి సుబ్బరామశెట్టిగారు. వీరు వైశ్యరత్నము. గొప్ప ఐశ్వర్యవంతులు. శాసనసభ్యులు. పూర్వము బెంగుళూరు నగరమును పాలించిన పురపాలకసంఘాధ్యక్షులు. మైసూరుబ్యాంకు డైరెక్టరు. గొప్ప పలుకుబడిగలవారు. వారును ఆంధ్రోద్యమాభిమానులే. ఈ నాయకద్వయముద్వారా ఆంధ్రోద్యమమును సాగింపబూనియున్నాము. త్వరలోనే ఆంధ్రరాష్ట్రమునుండి శ్రీభూపతిరాజు తిరుపతిరాజు (పూర్వపు ఎసెంబ్లీ సభ్యుడు, విశాఖపట్నం) గారి నాయకత్వమున ఆంధ్రప్రముఖులు సభ్యులుగాగల యొక సంఘము మైసూరుసీమలో పర్యటనము చేయుటకై ఏర్పాటులు చేయుచున్నాను. [ఆంధ్రమహాసభ తరపున] బెంగుళూరు నగరములో ప్రత్యేకాంధ్రమహాసభ జరుపుటకును గురించియు దివానుగారిని, విద్యాశాఖ డైరెక్టరును సందర్శించి తెలుగుభాషను అన్ని విద్యాలయములందును కృషి చేయుటకును, బహిరంగసభలు చేసి ఆంధ్ర ప్రబోధము చేయుటకును బెంగుళూరు (40 వేలు తెలుగువారిసంఖ్య) నగరములోను, కోలారుపురములోను ఆంధ్ర పత్రికా గ్రంథాలయముల స్థాపించుటను గురించియు సదరుసంఘమువారు కృషి చేయుదురు. ఆసంఘమువారి ప్రచారము పూర్తియైనతరువాత మనకుయింకను విశేషములు తెలియగలవు.

—

ధ్రువనక్షత్రములమార్పు

పస్పుల గోపాలకృష్ణయ్యగారు

ఇరువదియైదు లక్షల మైళ్ల చుట్టుకొలతగల భూమి చుట్టును చంద్రుడు తిరుగుచున్నాడు భూమి ౩౬౫ రోజులయందు, అనగా ఒక దినమునకు వెయ్యి దాను ఒక చుట్టుచుట్టుము (స్వానంతభ్రమణము జేయుచు) సూర్యుని చుట్టు డిగ్రీలకు బాగ[డిగ్రీ] జరుగును. ఒకసంవత్సరములో తిరుగుచున్నది

భూమి తాను తిరుగుటవలన కాలములో రాత్రి, పగలు అను భేద మేర్పడుచున్నది సూర్యుని చుట్టు తిరుగుటవలన మాస, ఋతు, సంవత్సరభేదములు కలుగుచున్నవి

సూర్యునకు [illegible]నందిన చలనములేదు అచలమగు భూమి రాశిచక్రమునకు ప్రతిదినము పశ్చిమముగా [illegible], అట్టి భూమియొక్క స్వానభ్రమణము

పైజెంప్పిన గమనములేగాక భూమికి అప్రత్యక్షమైన మరియొక గమనముగూడా కలదు అదేమనగా, భూమి మధ్యమున ఉత్తరమునుండి దక్షిణమునకు కంపాడి రేఖకు అక్షము లనగా యిరుసు అనిపేరు ఉత్తరకొన (యిరుసు) యొక్క ఉత్తరధ్రువమని పేరు. దక్షిణపుదివర దక్షిణధ్రువమనుచుందురు ఉత్తరధ్రువమనబడు యిరుసుచివర యీభాగములు గా భావించి, భూమి తనచుట్టు తిరుగుటయేగాక భూమియొక్క యిరుసు ఉత్తరభాగోళముపైని ధ్రువమునకు ఒక భాగము నుండి మరియొక భాగమునకు జేయుటకు సంవత్సరములు పొట్టునదని (౨౬,౦౦౦) యిరువదియారువేల సంవత్సరములకు ఒకవలయము పూర్తిచేయును

ఈయుత్తరధ్రువపరిధిపైనున్న రేఖ యీ క్రమము ఒకప్పుడు భూమి యిరుసు చూపుచుండునో ఆ నక్షత్రము ఆకాశమున ధ్రువనక్షత్రముగను నండును అనగా నక్షత్రము స్థిరముగా పుష్ఠగమనము లేక్కన నక్షత్రములు [illegible] లోనున్నట్లు కనబడును. [illegible] చేసిరుంటి చేయుచుందురు ధ్రువనక్షత్రము తిరుగుచున్నట్లు, ఆకాశనక్షత్రములు గోచరించుచున్నట్లు [illegible] భూమియొక్కగమనము వలన కలుగుచున్నవియు, నూరు యిరువది సంవత్సరముల క్రితము [illegible] ఫలితము పాటించవలెను.

మనము నిజమైన ధ్రువనక్షత్రమనుకొనుచుండు నక్షత్రము [illegible] కాక, అదికూడ కదలుచుండునని [illegible] దీనిని పరిశోధించుదురుగాక.

ప్రేమయనగానేమి? అద్దానిఫలమెట్టిది?

(శ్రీ ఆదినారాయణగుప్త, వకీల్ గారు)

ప్రేమయనగా ఒక జీవిక (ప్రాణముగలవస్తువునకు) రెండవజీవిపైనుండు ఒకవిధమగు మానసికభావము. దీనిని మనమునుభవించు నప్పుడే, మన వ్యాపయింతరాళము నుండి రెండు జీవుల నొకదానితోనొకటి సమ్మిళితము చేయు ప్రకృతిసిద్ధమగు నొక యాకర్షక వస్తువని బోధ యగును

నిత్యమగు ప్రేమ యెట్టిది? రెండు జీవులను పరస్పరము సమ్మిళితముజేసి జీవనమును ప్రకాశమానముగా జేయు శక్తిగల ప్రేమయే నిత్యమగు ప్రేమ.

ప్రేమ ఎన్నివిధములు? ప్రేమ ద్వివిధములు ఒకటి ఇహసంబంధమైనది (దేహము ననుసరించినటువంటిది), రెండవది పారమార్థికము ప్రథమ ప్రేమ దేహము ననుసరించి నటువంటిది కావున నీటిబుడ్బుదముకంటిది, అశాశ్వతము ద్వితీయ ప్రేమ పారమార్థికము కావున శాశ్వతమైనది

పారమార్థిక ప్రేమయనగా యెట్టిది? సత్ప్రవర్తన (మంచినడవడి) చే వాటిల్లుచుండు ప్రేమయే పారమార్థికమని స్వాభావము

ప్రథమ ద్వితీయ ప్రేమలలోగల ముఖ్య భేదమెద్ది? ప్రథమప్రేమ జంతుజాలమందును మనుష్యజాతియందును సమానముగను సందేహము లేదు కానిద్వితీయ ప్రేమ జంతుజాలమునందు కానరాదు దీనికికారణమేమి? దీనికికారణమే మనవానిలోజ్ఞాన (మంచి చెడ్డ) విచక్షణలేదు ఇట్టి ప్రకృతిసిద్ధము కావున ప్రకృతి ననుసరించి ఈప్రేమ మనుష్యజాతియందే కలదు

నిత్యమగు ప్రేమయందు త్యాగ ముండుట సహజలక్షణము. ఉ॥ భర్తకొఱకుభార్య, భార్యకొఱకుభర్త, తండ్రికొఱకు కుమారుడు, మరియు కుమారునికొఱకు తండ్రి సుఖ దుఃఖములలో పాల్గొనుట ఇదియే త్యాగమునకు నిదర్శనము త్యాగములేని ప్రేమ వ్యర్థము ఏకాభిప్రాయము గలయందు స్వచ్ఛమైన, అనగా ప్రకృతిసిద్ధ ప్రేమ యిమిడియున్నది. వారిజీవనము యొన్ని పరంపరల పాలైనను సుస్థిరమైన జీవనము కావుననదియే సుఖజీవనము వారి గృహము భూతల స్వర్గము

మనము ప్రకృతిని గమనించినచో ప్రతిజీవియు (అది జంతుజాలమే కాని మానవజాతియే కాని) ప్రేమయను జీవశక్తిపై నాధారపడి యుండి జీవనము చేయుచుండుట మనకగపడును.

ఈ బ్రహ్మాండమందలి ప్రేమ యందే మనుష్యజాతి [illegible] ప్రేమయందు దిమిడియున్నది. మనము గోచరించుచున్న మానవాభ్యుదయము కలిగించు ప్రేమపొందగలుగుటకు ఈశ్వరానుగ్రహము లభించవలెను. ఇదియే అతని అపారకృపావైభవము. ఈశ్వరదత్తమైన అమూల్యమైన ప్రేమ విలువను తెలిసికొనలేక తనజీవనమును సార్థకపరచుకొను శక్తిలేనివారై యున్నారు. యేమనుష్యుడిట్టి అమూల్యమైన ప్రేమ విలువను గ్రహించి దానిని సద్వినియోగము చేయుటకో ఆతనిఆత్మకు స్వచ్ఛమగు శాంతి చేకూరగలదు ప్రేమ ఆత్మప్రేరితము కావున ప్రేమ ఆగు ఆత్మ సంబంధము.

ఆత్మప్రేరితమగు ప్రేమయే జీవన ప్రకాశమునకు మూలాధారమై నిలుచును

ఇట్టిప్రేమయే స్త్రీపురుషు లిరువురుల జీవనమును కీర్తివంతముగ చేయగల శక్తి గలదియై యుండును స్త్రీపురుషు లిరువురిమధ్యగల ఇట్టి ప్రేమ బాగుగ నభివృద్ధిపొంది ఫలింపజేసి మన నవజీవితమును సుఖదాయకముగా చేయుటకే పవిత్రమగు వివాహ సంస్కార మేర్పడి యున్నదని నాభావము.

దీనిననుసరించి మనము ప్రేమను మానవజీవమునకు శుభప్రదమనవచ్చును కావున ప్రేమయొక్క పైగుణ విశేషతల ననుసరించి "ప్రేమమా మిదంజగత్" అనిన వింతగాదు ఓమానవుడా! ఇకనైనను ఈశ్వరదత్తమగు అమూల్యమగు ప్రేమమహిమను తెలుసుకొని నీజీవనమును సార్థకపరచుకొనుము.

మౌలా ఉమెరాదుగార్ల సమావేశము

22 ఆబానా నాడు రహదారిబెక్కట్ కలక్టరు కార్యాలయమున మౌలుకరేలీలలో ఉమెరాదు వ్యాప్తి గా చాలకాలమునుండి యుండి, ఇటీవల అందునుండి పంపివేయబడిన నకలునవీసులు మొదలగువారు సభచేసి తమ రొడకసికరము చూపవలసినదని ప్రభుత్వము వారి మాలుశాఖను ప్రార్థించిరి

పాల్వంచ స్థానమునకు నాజిము

ఈ యుద్యోగమునకై అహమదుసయీదు సిద్దిఖీసాహెబుగారు నియోగించబడినారు. జీతము నెలకు ఎనిమిదివందలు ప్రస్తుతము రెండేండ్లు

హైదరాబాదుకు ధర్మసత్రము పాఠశాల అవసరములు

ఆర్యవైశ్యులకొక విజ్ఞప్తి

హైదరాబాదు నందలి యార్యవైశ్య సోదరులారా!

తమకొక చిన్నమాట విన్నవింప నెన్నుకుంటిని. మన్నించి యాలకింతురుగాక!

మీరు సిరులకు పుట్టుతావులు. దానమున పేరుపెట్టినవారలు. క్రొత్తనదియైన యేకార్యమునా చరించినను మిమ్మాశ్రయించనిదే వారికార్యములు కొనసాగుటలేదు. ప్రతిదినము మీసంపాదనలో నణావంతునైనను ధర్మముకొరకు వెచ్చించుదురు. ధర్మమింతవరకును మీయందే కొన్నదియో నొప్పరియో నిలచియున్నదని నొక్కి చెప్పవచ్చును.

కాని మీసంఘమువందు దానమున్నను అయ్యది దేశహితము గాకున్నయది. యేహరిదాసుగారో, యేశాస్త్రిగారో, యేసప్తాహకర్తయో, యేపూజారియో వచ్చి తమ వచన రచనలచే పొంగించినంతనే వెనుకముందాలోచింపక యేవారికి వేనవేలుగానకవర్షమును గురిపించుచుందురు. ఇంకేది దేశహితకార్యమో మీరాలోచింపరు. మీరుచేయు ధర్మకార్యములన్నియును విమర్శనాదూరములైనవియే. మార్గమింకను యంధకారమునందే పడిపోవుచున్నయది.

మీకొక ప్రత్యేకసంఘము నేర్పరచి ఇది బాలకపాఠశాల, ఇది బాలికాపాఠశాల, ఇది ధర్మసత్రము, ఇది విద్యార్థి భోజన వసతిగృహము అని యేర్పాటుజేసినట్లును జేయుచున్నట్లున్నదా! చూడుడు. బెజవాడ, గుంటూరు, రాజమహేంద్రము మొదలగు పురములందలి వైశ్యరత్నములు వీరెన్న చక్కని సిరిగలవారలో? బెజవాడలోని కన్యకాపరమేశ్వరి సత్రమునను, రెండు రామానుజకూటములలో నిత్యమెంతమంది దేశాంతరులు భుజించెదరో! గుంటూరు శారదానికేతనమున నెంతమందిబాలికలున్నతవిద్యలం గడించిరో చెన్నపట్టణమువారి ధర్మఫండువలన నెన్నిపత్రికలు, నెన్ని ధర్మసత్రములు. నెంతమందివిద్యార్థులును పోషింపబడుచుండిరో, పిఠాపురమునుండి యొక్క బాలబాలికా పాఠశాలలేగాని ధర్మసత్రమే గాని యున్నదా? ఒక్క ధర్మసత్రమున్నచో నయ్యూరింటికి సుఖముగ భుజించి దీవనలిడుచుండ మీకెంత సంతసముబ్బుచుండును? ఇతరదేశముల నుండి యేగాయకుడో, హరిదాసో, పండితుడో వచ్చిన గొల్లంతకేని వారికి వేనవేలు రూకలని చ్చి మీయజ్ఞతను వెల్లడించుచున్నారుగాని మనమును మన బాలబాలికల నక్షేపింపవలయునని కుతూహలమొందుటకు మీమనం మదయింపదు? ఇరుగులకుమీకు శక్తిచాలదందురా? మీయింటినుండి ద్రవ్యమీయ నక్కరలేదు. ప్రభుత్వమువారి లోకల్ఫండువలె మీరుదేశమునుండి వచ్చుబడియగు మొదలగువానిపై నొకరూకేర్పాటుగా ధర్మపన్నుఅని తీసికొందురు గాదా! ఆసొమ్ము ప్రజలకని ఒకరొక్కరి దుకాణముల ధర్మఖాతాలను దీయించువారలైన నున్న తెలిసియుండును.

మన యుదాసీనతవలననే మనము మనధర్మము, మతము, విద్యలు, ఆచారవ్యవహారములు నశించిపోవుచున్నవి. మనధర్మమునకు రాజావలంబనములేదు. సర్కారువారి పాఠశాలలలో మన మతవిద్యలు చెప్పబడవు. మన జాతీయభాషలగు సంస్కృతాంధ్రభాషలందు గిట్టవు. ఇట్టియెడ మనవిద్యలు నశింపవలసినదేకదా! తుదకు యెవరిసంఘమునైన వారు బాగుపరచికొనకూడదా? మీరితరులను బాగుపరచ నక్కరలేదు. మీసంఘమునందలి బీద బాలబాలికలకు మీధర్మఫండునుండి యన్నాదుల నొసంగుచు వారితోబాటుమీ బాలబాలికలనుగూడజదివించుచు మన యార్యధర్మముల పాలింతురుగాక.

శ్రీమంతులగువారు మీరే యుపేక్షాభావమునొందిన మీసహాయమునే నమ్ముకొన్న ఇతర సంఘములేపని చేయగలవు? చూడుడు. ప్రస్తుతము సీతారాంబాగులో శ్రీ॥ ఉ॥ వే॥ గోయిల్ కండాడై అప్పణ్ శ్రీ శఠకోప రామానుజస్వామివారు పరస్థానములకేగి కష్టించి ప్రతిశాస్త్రమును భాష్యాంతముగజదివి మహావిద్వాంసులై తిరిగివచ్చి కేవలస్వోదరంభరులవలెగాక పరోపకారపారీణులై (ప్రేకస్వాన్తము ఇభుంజీత) యను న్యాయము ననుసరించి యెంతయోమంది విద్యార్థుల కుచితముగా విద్యాదానము నొసంగుచున్నారు. వారిపాఠశాలయందు నితరగ్రామములగు బీదవిద్యార్థులు సుమారు నలుబదిమందివరకు గలరు. వారికి భోజనవసతి క్రమమైనదిలేక కష్టమగుచున్నది వైశ్యసోదరులారా! మీరు శ్రద్ధవహించి ధర్మఫండును వృధాపుచ్చక నొక పాఠశాలకు దానికంగముగా నొక ధర్మసత్రమును స్థాపించి సంఘస్థులగు బీద బాలబాలికలకు విద్యాన్నదానముల నొసంగి శాశ్వతకీర్తిని గడింతురుగాక. మీకట్టిబుద్ధిని త్వరగా కల్పింపు మీశ్వరుని ప్రార్థించుచున్నాడను.

ఇట్లు

బి. నరసింహాచార్యులు

సామెతలకథార్పు

మహారాజశ్రీ గోలకొండ పత్రికాధిపతిగారికి:

అయ్యా?

గతిశ్రావణశు॥ గురువారం గోలకొండపత్రిక పేజి 3 లో వసంతవ్యాగారు "తెలుగు సామెతలు" యని వ్రాయసమకట్టిన పాత్రము... నిజములో సాహసమైనను. లోకోపకారియగును. వ్రాయతగినదే. "ఇంతకుముందు యెవరైన వ్రాసి రాయలేదు. నాదృష్టిపథములో మాత్రము పట్టిపాత్రము బడలేదు" యని వ్రాసుకున్నారు. చింతలేదు, మనదృష్టిలో గోచరించనది లేనేలేదని వ్రాయచ్చురాదని నాతలంపు 1. లోకోక్తి చంద్రిక, 2. ఉపన్యాస దర్పణము, 3, ఆరాణి దీపిక యిత్యాది గ్రంథరాజములు, సామెతలు వారు వ్రాసుకున్న క్రమము కాలపరిస్థితులను లోబడి భాషాశేష నవకాలము లేవని యొక మూరు మాలనుబడియున్నవనితలచి, వానినిచూచి వానిలోనేని మరికొన్ని కల్పితమైనవి, వాటుకలోనున్నవి వ్రాయుసమకట్టిరేని భాషాసేవకులెందరు లోకోక్తిసంగ్రహములో తోడ్పడిన వారిపేరు, అసామెతలలో తేటతెల్లము గావింపబడునా, లేదా తెలిపియున్నచో తోడ్పడుటకెందరో సాహసింతెదరని నాచిన్నతలపు.

కొండపల్లి గోపాలరావు
దేశముఖు

సమకాలికాభిప్రాయములు.

ఆరాయిషు శాఖ సర్కారి యిండ్లు

మన ప్రభుత్వమువారి ఆరాయిషు (నగరాభివృద్ధి) శాఖవారు కట్టించినయిండ్లు, నిజముగా ఏవరికొరకై యుద్దేశింపబడి యుండెనో వారియొక్కరకు అవి వచ్చుచుండ లేదని మాపత్రికద్వారా మేము ఎన్నియోసారులు ప్రభుత్వమువారిదృష్టి నాకర్షించియున్నాము. ఇట్టియిండ్లు గృహప్రదానములును, పరిశుభ్రములును నగుయిండ్లు, నలోపములవలన నిర్బంధముల పాలైయున్న పేదసాదలు ఉపయోగించుకొనవలయునని ప్రభుత్వమువారి ఉద్దేశము. ఈవీధులు కట్టించబడినపిమ్మట, ఇవి ఆరోగ్యవంతములని జనులకు అనుభవమువలన తెలిసిన పిమ్మట అందరును ఈయిండ్లు కావలయునని కోరసాగిరి. పర్యవసానమేమైనదనగా, ఎవరెవరు ఎక్కువకిరాయ యిచ్చి ఇతరస్థలములలో ఖాళియిండ్లు కిరాయకు తీసికొన గలిగి యుండిరో వారందరు సర్కారీ యిండ్లు సంపాదించుకొనుటలో జయము గాంచిరి. ఈయుద్యమము యిప్పటికిని సాగుచునేయున్నది. ఈ దుర్వ్యవసాయమును గట్టిగా నిలిపివేయనంతవరకు, సాగుచు, ఇకముందు కట్టబడుచున్న చిన్నచిన్న యిండ్లుకూడ పేదసాదలకు దొరకకపోగలవు.

రెండవసంగతి ఏమనగా, ఈయిండ్లలో కిరాయకు ఉన్నవారు లోలోపల ఇతరులకు ఇండ్లను అమ్ముకొనుచున్నారు. ఏకిరాయదారైనను ఇల్లువిడిచిపోవునప్పుడు యిల్లు ఖాళీచేసినట్లుగాని ఆరాయిషుశాఖవారికి తెలియజేయుటగాని సాధారణముగా జరుగుటలేదు. ఒకకిరాయదారు యిల్లుఖాళీచేయదలచుచుండగా, అంతకుముందే ఆయిల్లు ఇంకొకరికి స్వాధీనపరచుటకు ద్రవ్యము విషయమగు భేదము నిర్ణయమైపోవును. అంతపైకము పెట్టలేనివానికి సర్కారియిల్లు దొరకుట అసంభవము. ఇట్టి క్రయవిక్రయవ్యాపారము ప్రభుత్వమువారు ఉపేక్షించదగినదికాదు. దీనిని సాధ్యమైనంత వరకు నిషేధించవలెయును. కిరాయదారగు వానికి అసర్కారియింటిని ఇంకొకరికి స్వాధీనపరచరాదని గట్టిగా శాసించిన సెకొని పడిపోవాలెను. ఇట్లు శాసించినపిమ్మటకూడ అజ్ఞోల్లంఘనము చేసినవారికి జనము గామండ విధించుటయేకాక, ఆరాయిషు శాఖవారి అంగీకారము పొందనిదే వచ్చి యిండ్ల ప్రవేశించినవారిని ఆయింటినుండి వెళ్లగొట్టవలెను.

మూడవవిషయము పంక్తరించదగినది ఏమనగా, కిరాయపైకము వేళకు కిరాయవారినుండి వసూలుచేయక బకాయలో నుంచబడుచున్నది. దానినివసూలుచేయుట తరువాత కష్టమగును. కిరాయదారులు తరువాత చెల్లించుటకు లేనివారగుటకూడ సంభవించవచ్చును. కిరాయలు వసూలుచేయుటకై ఉద్యోగులు నియమింపబడియున్నప్పుడు బకాయా పెరగవలసిన కారణమేమోదురూహ్యము గానున్నది. సర్కారి ఉద్యోగస్థులనుండి కిరాయవసూలు చేయుట చాలా సులభమే కదా. అధికారుల శ్రద్ధమాత్రము కావలసియున్నది. ఇకసర్కారి ఉద్యోగస్థులుకాని కిరాయదారుల విషయములో కొంచెము కాఠిన్యము చూపవలెయును. అట్లు చేసినచో ఈశ్రమలు తగ్గిపోగలవు. బకాయా పెంచుకొని ఒక్కసారి కక్కవలసి వచ్చినచో నెత్తినపడు శ్రమనుండి వారు తప్పించుకొను వీలుకలుగగలదు.

పైవిషయము లన్నిటిని ప్రభుత్వమువారు శ్రద్ధవహించి తెలిసికొని పోగొట్టుట ఉత్తమము. అట్లుచేసినచో, ఆరాయిషు శాఖవారికిని లాభముకలదు. కిరాయదారులకు కూడ, లాభమే.

—సుహృదక్షుడు.



గ్రామ సమాచారములు

తనకీ తర్వాత టప్పా మున్షీ మారుట

—

ప్రధానోపాధ్యాయుని స్థానములో ఆంధ్రోపాధ్యాయుడు

—

(స్వకీయ విలేఖరి)

—

కోటిపాక: 22-12.41

—

కాలస్థితి

వారము రోజులనుండి ఎండ గాయుచున్నది. పజ్జ, జొన్న చేలు కోయుచున్నారు. ఈ వత్సరము వర్షము బాగా కురియనందున నీటి యిబ్బంది తొలగలేదు.

అకాల మరణము

ఈ పురప్రముఖులును, దేశముఖులును, మాలీపటేలును నగు గొంగిరెడ్డి వెంకట చెన్నారెడ్డిగారు గతవారము కీర్తిశేషులైరి. వీరికి 55 సంవత్సరము లుండవచ్చును. సుమారు 25 సంవత్సరములనుండి పటేలుగిరి పని స్వయముగా చేయుచుండిరి. గ్రామములోను, చుట్టుప్రక్కలయందును వీరికి మంచిపలుకుబడి యుండెను. సత్కార్యములయం దాసక్తి యుండెను. ఇట్టివారు 10 రోజులు జ్వరమువచ్చి కాలగర్భము నొందినందుకు ప్రజలును, తోటి పటేండ్లును, చాల విచారించుచున్నారు.

వధశాల గూర్చి ఆలోచన

శ్రీ సోమేశ్వరస్వామి వధశాల నిర్మించుటకై ఇటీవల కమిటీసభ్యులు సమావేశమై ఆలోచన గావించిరి. వధశాల నిర్మించుటకై అనుమతి నొసగుమని అధికారులకు దరఖాస్తు పంపినట్లు తెలియుచున్నది. మంజూరైనవెంటనే చూడవలసి యున్నది.

టప్పాఖానా

స్థానిక టప్పాఖాన వ్యవహారములో కొన్ని అక్రమములు జరిగినట్లు తపాల శాఖాధికారుల తనిఖీవలన తేలినట్లు వదంతిగలదు. మొన్నటి వరకు స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడే టప్పా మున్షీగా నుండెను. కాని అధికారుల తనిఖీ జరిగిన పిమ్మట పాఠశాలయొక్క ఆంధ్రోపాధ్యాయుడు మున్షీగా నియమింపబడెను.

═══

రజతోత్సవ చందాల వసూళ్లు

—

౧ 17 అబాన్ సన్ 1344 ఫసలి, సోమవారం నల్లగొండజిల్లా తాలూక దేవరకొండ మ॥ భీమనపల్లి పట్టికొత్తపల్లి గ్రామములో శ్రీ ... కోటిరెడ్డిగారి అగ్రాసనాధిపత్యమున సభ గావింపబడెను. సభలో దాదాపు ౨౦ మంది గ్రామ ముఖ్యులు, సాహుకార్లు, రైతులు చేరియుండిరి.

వేనేపల్లి నర్సింహారావు దేశముఖు గారు మహోఘనత వహించిన మన ప్రభువుగారి రజతోత్సవ విషయములను అందరు సభికులకు తెలియచేయగా, ఏకగ్రీవముగ అందరు ఆమోదించి మాబ్లుజారి రకంలో రూపాయ 1 కి మూడు పైసాల చొప్పున చందా పోగుచేసి ఖజానాలో దాఖలు చేయుటకు ఒప్పుకొనిరి.

మన ప్రభువుగారి దీర్ఘాయురారోగ్య ప్రార్థనానంతరము అధ్యక్షునికి కృతజ్ఞతతో ముగింపబడెను.

౨ 16 అబాన్ సన్ 1344 ఫసలి ఆదివారం నల్లగొండ జిల్లా దేవరకొండ తాలూకాలో మొసంగి గ్రామములో శాస్త్రీ ... కోటిరెడ్డి

మునిసిపాలిటీవారి కాలువలనిర్మాణరీతి

—

వీధుల యిండ్లు కూలుట

—

(స్వకీయ విలేఖరి)

మెదకు: 17అబాన్ 1344 ఫ.


—

మెదకులో లోకల్బోర్డువారు రోడ్లు విశాలము చేయుచున్నారని లోగడపత్రికలో ప్రచురించితిని. ఇరుకుగాయున్న ప్రదేశమును [రోడ్డును] విశాలముచేయవలయునన్న ప్రక్కలనుండు యిండ్లు కూలద్రోయించవలసి యుండును. అట్టివారికి గృహయజమానులకు నష్టపరిహారము నగదు చెల్లించవలసియుండును.

కాని యిప్పుడు కొందరకు నష్టపరిహారము దొరకకుండ ఒక సందర్భము అటంకముగుచున్నది. ఏమన ఏవైనాయిండ్లు కూలిపోయినపుడు నష్టపరిహారము ప్రభుత్వమువారు చేయవలసి యుండును. అట్లు ఆజ్ఞయిచ్చినపుడు రోడ్డును కొంత స్థలము వదలనిది కట్టుటకు ఆజ్ఞయివ్వబడదు. అట్టిచో వారికి నష్టపరిహారమియ్య నక్కరలేదు.

ఇప్పుడేమనగా, రోడ్డుకుప్రక్కగా త్రవ్వబడిన కాలువలు ఇండ్లపునాదివరకు త్రవ్వబడి రోడ్డువైపుకుమాత్రము కాలువలు రాతితో కట్టబడినవి. ఇండ్లవైపు రాతితో కట్టబడక పునాదులవరకు త్రవ్వబడి వదిలివేయబడినది. నీరు కాల్వలగుండా ప్రవహించునపుడు రాతికట్టడముగల రోడ్డువైపుకు నష్టముగాక కాలువకు రెండవ ప్రక్క యగు యిండ్ల పునాదులను నాన్పికోసి వేయును. వర్షాకాలము గనుక కాలువనీటియొక్క ప్రవాహవేగమున ఇండ్లపునాదులు నిలువక యిండ్లు కూలును. వర్షముల అధిక్యతచే కాలువనీటి కోతను తట్టుకోలేక అప్పటికప్పుడే 3 ఇండ్ల గోడలు కూలినవి. వీనిని కట్టుకొనవలయునన్న లోకల్బోర్డు అనుజ్ఞ దొరకుటకై కొంతప్రదేశము రోడ్డుకే వదలవలసి యుండుటచే లోకల్బోర్డువారి విషయమున పురమున చాల అసంతృప్తి ప్రబలియున్నది.

సహారా ఎక్ స్ట్రా



8 శుభ్రమైన సున్నని క్షౌరములకొరకు సహారా ఎక్ స్ట్రా బ్లేడును వాడుడు. 5 గల బ్లేడ్ల పాకెట్ వెల అణాలు పోస్టుబాక్సు నెం. 154. బొంబాయి.

—

...పర్సయ్యగారి అధ్యక్షతన గావింపబడిన సభకు దాదాపు ౪౦ మంది గ్రామముఖ్యులు, సాహుకార్లు, రైతులు చేరియుండిరి. వేనేపల్లి నర్సింహారావు దేశముఖుగారు మహోఘనత వహించిన మన ప్రభువుగారి రజతోత్సవ విషయములను అందరు సభికులకు తెలియచేయగా అందరు ... మాబ్లుజారి రకంలో రూపాయి 1కి మూడుపైసాల చొప్పున చందా ప్రోగుచేసి ఖజానాలో దాఖల్ చేయుటకు ఆమోదించిరి.

మన మన ప్రభువుగారి దీర్ఘాయురారోగ్య ప్రార్థనానంతరము అధ్యక్షునికి కృతజ్ఞతతో ముగింపబడెను.

═══



స్వతంత్రము — పొందుటకు

ఉద్యోగపు దాస్యమునుండియు, నిరుద్యోగపు విచారమునుండియు, స్వతంత్రత పొందుటకు

స్టార్ ఏజన్సీ తీసికొనుడు

1 జీతము లేక పంచికమీదను	4 శాశ్వతోద్యోగము
2 పరంపర వేతనము	5 అందరికి ఉపయోగపడు పద్ధతులు
3 ప్రావిడెంటు ఫండు లాభములు	6 మీ జయమునకు కావలసిన వసతులు

మీ విజయము స్థిరము

ఏలననగా:—మా పట్టాలు రద్దుకానేరవు.
అశక్తత లాభములు ప్రతి పట్టాకును గలవు.
స్వల్పసొమ్ము హెచ్చుగ చెల్లించిన, ఆకస్మికప్రమాదముల వలన లాభములుగలవు.
మా నిక్షేపలక్ష్యము నిస్సందేహము.
పాలిసీలు పాలీసానామములో నివ్వబడును.

వివరములకు వ్రాయుడు:—

ది స్టార్ ఆఫ్ ఇండియా ఐ. ఈ జి.

అష్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్

(మదరాసు)

పి. యస్. శాస్త్రి, నిజాంరాష్ట్రమునకు డివిజనల్ ఆర్గనైజర్ } బ్రాంచి:హనుమకొండ

డి వీనస్ అస్యూరెన్సుకంపెనీ లిమిటెడ్, ఢిల్లీ.

బ్రాంచి ఆఫీసు—సికింద్రాబాదు

(స్థాపితము 1920)


కొలదిసంవత్సరములలోనే కంపెని అద్భుతముగు అభివృద్ధిగాంచినది.
మిక్కిలి సౌకర్యమైన, లాభకరమైన, నవీనపద్ధతులుగలవు.
మా పాలిసీకొరకు త్వరపడుడు!
నైజాం రాష్ట్రమంతటను జీతముపైనిగాని, కమీషనుపైగాని పనిచేయుటకు పలుకుబడిగల యేజంట్లుకావలెను.
దరఖాస్తులు యీక్రింది చిరునామాకు పంపుడు:—

జి. పి. రావు,
రెప్రజెంటెటివు మేనేజరు

The Venus Assurance Co., Ltd. DELHI. బ్రాంచిఆఫీసు: మార్కెటుస్ట్రీటు, సికింద్రాబాదు

పరిశుభ్రమైన దుస్తులు సులభమైన ఉతుకు





501 వాషింగుసబ్బువలన ఉతుకుట ఎంతసులభమగునో మీరు నిజముగా తెలిసికొనవలయును. గట్టిగా రుద్దనక్కరలేదు! ఉడ్చలుపెట్ట నక్కరలేదు! ఎందుకన 501 వాషింగుసబ్బుచేత త్వరగా నురుగువచ్చును మరియు ఇది వ్యాపువుగా దుస్తులలోని మురికిలలో నుండియు మడతలలో నుండియు మురికిని తీసివేయును. మరియు ఇది ప్రశస్తమైన సబ్బుగనుక చాల మితవ్యయకరము.

టాటా ఆయిల్ మిల్స్ కో॥ ...

TOMCO

ఏజెంట్లు ... సికింద్రాబాదు ...

కథ చెప్పే అంకెలు

నోటు:-ఈక్రిందిఅంకెలయందు ఉండు (.) గుర్తు దశకముఅని అర్థము చేసికొనవలెను. ఉదాహరణము 22.3 అనగా 22 రూపాయిలున్ను పైన పదివాళ్లలో మూడుపాళ్లు రూపాయి అనగా నాలుగణాల తొమ్మిదిన్నర పైసలు అని అర్థము. కావున దశాంశోప్తి వచ్చిన అంకెలన్నియు పదింటిలో భాగముఅని గమనించవలెను.

రైల్వేలు, రోడ్లు.

రోడ్లు

బ్రిటిషిండియాలో 233126 మైళ్ళు

నిజాంరాష్ట్రములో 4038 మైళ్ళు

రైల్లు

దేశము	మొత్తము మైళ్ళు	ప్రతి పది లక్షలమంది కెన్ని మైళ్ళు
ఇండియా	4‾753	120 మైళ్ళు
అమెరికా	261816	2132 ,,
బ్రిటిషుదీవులు(ఇంగ్లాండు)	21162	460 ,,
కనడా	43173	4318 ,,
జపాను	13363	206 ,,
నిజాంరాష్ట్రము దాదాపు	1150	దాదాపు 79 ,,

1932 లో ప్రభుత్వ ఆదాయము

బ్రిటిషు ఇండియాలో	268	కోట్ల రూపాయీలు
ఇంగ్లాండులో	1534	,,
అమెరికాలో	2732	,,
కనడాలో	206	,,
జపానులో	459	,,
నిజాంరాష్ట్రములో (1341 ఫ.)	8 కోట్ల 13 లక్షల 82 వేలు.	

పత్రికలు

హిందూస్థానము మొత్తములో 1708 అందు 221 దినపత్రికలు.
దిన పత్రికలు మాసపత్రికలు వగైరాలు మొత్తము 4468

అనగా ప్రతి పదిలక్షల మందికి

బ్రిటిషు హిందూస్థానములో	16.4 పత్రికలు
అమెరికాలో	172 ,,
జపానులో	155
కనడాలో	158
రష్యాలో	100

మోటారు బస్సులు

బ్రిటిషిండియాలో (1932 లో)	2 లక్షలు.
మొత్తము ప్రపంచములో (1930 లో)	390 ,,
అమెరికాలో	260 ,, 80 వేలు.
ఇంగ్లాండులో	28 ,,

అనగా

అమెరికాలో ప్రతి	5 మందికి 1 మోటారు.	
ఇంగ్లాండులో ,,	20	,,
ఇండియాలో ,,	1300	,,

1930 లో ఇండియాకు 32700 మోటార్లు 7 ½ కోట్ల రూ॥ విలువవి దిగుమతి యయ్యెను.

1931లో

టప్పాలు ప్రతి 10,000 మందికి

కనడాలో	12 టప్పాఖానాలు
ఇంగ్లాండులో	5 ,,
అమెరికాలో	4 ,,
ఇండియాలో	1 కన్న తక్కువ.

1931లో

టెలిగ్రాం ఆఫీసులు ప్రతి 10 వేలకు

కనడాలో	(1931లో)	4
ఇంగ్లాండు	,,	3
అమెరికా	,,	2
జపాను	,,	2
ఇండియా	,,	1 ప్రతి 30 వేలకు కూడలేదు.

కాలమాన నివేదిక

13 ఆబాన్ 1344ఫ తో అంతమగువారము

(ఎవాటే షమూనుండి)

వాతావరణము

ఈవారమందన్ని జిల్లాలోను వర్షము పడెను రాయచూరు జిల్లాలో వర్షము కురియలేదు బీదరు జిల్లాలోని ఉద్గీరులో 7 అంగుళములును, నిజామాబాదు జిల్లాలోని బన్సువాడా, కామారెడ్డి, మెదకు జిల్లాలోని ఎల్లారెడ్డి, బీదరుజిల్లాలోని లాతూరు, పర్భణిలో ప్రతిచోట ఇంచుమించు 5 అంగుళములకన్న ఎక్కువ పడెను ప్రతి జిల్లాలోను సరాసరి 2.36 అంగుళముల వానపడెను.

పైరు

కొన్నిజిల్లాలలో, ముఖ్యముగా మరాట్వాడాలో భూములయందు విపరీతముగ తేమయుండుటచే ఖరీఫుపంటలు కలుపుతీయ అలస్యముగా కన్పడిన పైర్లు కలుపుతీయుటయందున్నవి. బ్రొన్ను పడకలు, కొన్నికాలములలో పండుగడ్డి ధాన్యములు, పప్పుధాన్యములయొక్క కోత ఔరంగాబాదు, బీదరు, నల్లగొండ జిల్లాలలో ప్రారంభమైనది.

అది అంతటను బాగున్నది కాని, కరీంనగరము, నల్లగొండ జిల్లాలలో కొన్నిచోట్ల చీడపట్టినది. పైర్లకు కొన్నిచోట్ల మిడుతలు ఉపద్రవమున్నది రాలిపోవుట జరుగుచున్నది, కొన్ని భాగములందు మొలకలెత్తినవి.

పశు; మేత

పశువులకు తగినంత అన్నిచోట్లను యున్నది. వరంగల్లు, కరీంనగరము, ఆదిలాబాదు, నిజామాబాదు, మహబూబు నగరము, నల్లగొండ, పర్భణి, గుల్బర్గ, ఉస్మానాబాదు జిల్లాలలో కొన్ని భాగములందు పశువులవ్యాధి యున్నది.

ధాన్యపు ధరలు

గోధుమలు, బియ్యము, జొన్నలయొక్క చిల్లరధరలు సరాసరిన ఈక్రిందివిధముగనున్నవి

గోధుమలు	హాలి రూ. 1కి	9 1/2	సేర్లు
బియ్యము	,,	7 3/4	సేర్లు
జొన్నలు	,,	14 3/4	సేర్లు

నైజాం రైల్వేల ఆదాయము

(ప్రభుత్వ ప్రకటనలనుండి)

20 ఆగష్టు 1935తో ముగియు 10 రోజులకు

రైళ్లవలన

నివేదనకాలము

ప్రయాణీకుల టిక్కెట్లవలన	రూ. 181001
సామానులవలన	,, 256097
మొత్తము	రూ. 437918

గతవత్సరము లో నీకాలమునకు సరియగుకాలం

ప్రయాణీకుల టిక్కెట్లవలన	రూ. 155029
సామానులవలన	,, 316776
మొత్తము	రూ. 472405

బస్సుసర్వీసులవల

నివేదనకాలము

ప్రయాణీకుల సంఖ్య	189735
రాబడి	రూ. 33279

గతవత్సరములో నీకాలమునకు సరియగుకాలం

ప్రయాణీకుల సంఖ్య	150752
రాబడి	రూ. 23423

31 ఆగష్టు 1935 లో ముగియు 10 రోజులకు రైళ్లవలన

నివేదనకాలములో

ప్రయాణీకుల టిక్కెట్లవలన	రూ. 173067
సామానులవలన	,, 280544
మొత్తము	రూ. 453611

గతవత్సరములో నీకాలమునకు సరియగుకాలములో

ప్రయాణీకులటిక్కెట్లవలన	రూ. 181871
సామానులవలన	రూ. 402784
మొత్తము	రూ. 584655

బస్సుసర్వీసుల వల

నివేదనకాలములో

ప్రయాణీకుల సంఖ్య	166713
రాబడి	రూ. 31989

గతవత్సరములో నీకాలమునకు సరియగుకాలం

ప్రయాణీకుల సంఖ్య	163823
రాబడి	రూ. 25765

ప్రకటన

ఈసారి సోమవారము నాడు విజయ దశమి సెలవువచ్చుటవలన పత్రిక వెలువడదు.

వ్యవస్థాపకుడు

గోలకొండ పత్రిక

యువ సం॥ ఆశ్వయుజ శు॥ ౬

గురువారము

గ్రామోద్ధరణోద్యమము

రాష్ట్రీయ ఆంధ్రులను పట్టణ్ణపుగ్రామములను శేద్యము గావించుకొని ఎక పబడుచున్న గ్రామోద్ధరణోద్యమమునుగూర్చి వినియుండవచ్చును. ఇది రెండేండ్ల క్రింద పరిశ్రమ వాణిజ్యశాఖల సదర్ నాజిగా పనిచేసిన కాలిన్సుదొర గలపెట్టుటచే ఏర్పడినది. ఈ ఉద్యమమును సాగించుటకు ఏర్పరుపబడిన సంఘము గ్రామజనులయందు అమలులోనున్న వాటికంటె యెక్కువలాభకరములైన వ్యవసాయ పద్ధతులను ప్రచారము చేయుట, గ్రామస్థులకు తీరికకాలమందు ఆదాయము నిచ్చు పనులను తెలియజేయుట, ఆరోగ్య పద్ధతులను వారికి అభిరుచిగలిగించుట మొదలగు పనులను నిర్వహించుచున్నది. ఈ పట్టణపు ఉద్యమము ప్రారంభమైనది గాని దానినిచూచి మన రాష్ట్రములోని ఇతర జిల్లాలలోకూడ అక్కడక్కడ గ్రామోద్ధరణోద్యమములు ఆరంభమైనసంగతి పత్రికలు చదువువారందరికి తెలిసినవిషయమే.

ఇటీవల వ్యవసాయ శాఖాధ్యక్షులు మహబూబునగరము జిల్లాలో సంచారము చేసి వచ్చి అక్కడ తాము చూచిన సంగతులను ప్రకటించినారు. ఆ ప్రకటన గ్రామసంచికలో ప్రకటింపబడినది. అందు హైదరాబాదు సహకారసంఘము ప్రచారోద్యోగి పట్టణపు గ్రామోద్ధరణ క్రమములో గ్రామోద్ధరణ విషయములను నేర్చుకొని నుమారు ౧౦ మైళ్ళదూరమునందున్న బోయపల్లి గ్రామమునందు సహకార వ్యవసాయ, పశువైద్యశాఖల సంబంధించిన అధికారుల సహాయముతో గ్రామోద్ధరణోద్యమమును ప్రారంభించి జరుపుచున్న సంగతి తెలుపబడియున్నది. ఆవిశేషములు ఉత్సాహ కరములుగా నున్నవి. మేము ముఖ్యముగా కొన్నింటిని తెలుపుచున్నాము.

ఒకటి చెత్తను వ్యర్థముగా కుండ ప్రోగుచేసి యొక గుంటలో మూసి ఎరువుజేయుట. ఇది మనము సాధారణముగా లక్ష్యపెట్టని విషయమున్నను, శ్రద్ధవహించినచో మనకు అధికముపకారము మరి శ్రమము తగినంతయైనను, లాభమిచ్చునట్టిదియు అయిన విషయము. రెండవది యింటిసమీపములో తోటలను పెంచుట. దీనివలన రెండు విధముల లాభము లున్నవి. మొదటిది కూరగాయలు, పూలుదొరకుట, రెండవది యింటికిసమీపమున చెట్లు చేరిన, యింటివారు పీల్చుచుండు విషవాయువును ఆచెట్లు పీల్చి, మంచి ప్రాణవాయువును మాత్రమే మనకు వదలుచుండుటచే ఆరోగ్యము రక్షింపబడును. ఇదియు చిన్న విషయమేగాని, యీ ప్రకారమాచరించినదానిఫలితముగొప్పది. ఇంకొకటి మేమువ్రాయదలచిన విషయము బాలురకు పగటిబళ్లు పనిపాటలకుబోవు పెద్దవారలకు రాత్రిబళ్లు యేర్పాటు చేయుట. భాషాసారశాలలవిషయాజ్ఞ చేతను, ప్రభుత్వవ్యయమందు ప్రారంభవిద్యామొదలు స్వల్పాదరణచేతను వెనుకబడియున్న సామాన్యస్థితిగల గ్రామజనులకు ఉపయుక్తమగునట్లు గ్రామోద్ధరణోద్యమముకొరకైనను ప్రతిగ్రామమందును యిట్టిపగటిపాఠశాలలు రాత్రి పాఠశాలలు యేర్పాటైన యెంతో బాగుండును అని మేము ఆశించుచున్నాము. అయితే గ్రామములలో యేర్పరుపబడు ఈపాఠశాలలో అక్కడినివాసుల మాతృభాషలో వారికి విద్యచెప్పుటయే తక్కువఖర్చుక్రమములతో యెక్కువ ప్రయోజనము కలుగుమార్గము. అందుచేత మేము పైజెప్పిన బోయపల్లిగ్రామమందు యేజనసామాన్య మాతృభాషయో పైజెప్పినబళ్లలో యేభాషలలో విద్యనేర్పబడుచున్నదో తెలిసికొనగోరెదము.

ఇక్కడ సభలును ప్రదర్శనములును అప్పుడప్పుడు ఏర్పడుచుండునని తెలుపబడినది. ఆగ్రామమందు ప్రజలకు క్రొత్తవిషయములు తెలిసికొనుటకు జనులకు యెక్కువ ఉత్సాహము ఉండగలదు. [illegible] ముఖ్యముగా [illegible] విశేషము అగ్రామమునందు గ్రామోద్ధరణోద్యమము [illegible] త్రాగుడు బొత్తిగా [illegible] చేయించుటయు అందువలన కల్లుదుకాణము మూతపడుటయు. ఇదే ప్రకారము ప్రతిగ్రామమందును ప్రతిపట్టణమందును త్రాగుడు లేకుండ చేయుటకై ప్రత్యేకప్రయత్నములు జరిగిన యెంతలాభకరము ఫలితము సమకూరియుండునో ఊహించవచ్చును. దృఢసంకల్పము వున్నచో విజయము అసాధ్యము కాజాలదు.

వ్యవసాయ వాణిజ్య పారిశ్రామిక పశువైద్య సహకార శాఖలేగాక భూమ్యాదాయశాఖాధికారులును కొంతకాలమునుండియు గ్రామోద్ధరణోద్యమమందు చాలాఆదరమును చూపుచున్నట్లు వార్తలవలన తెలియుచున్నది. అందువలన మేము సూచించునదేమనగా మన రాష్ట్రమందలి ప్రజాహితనాయకులు —అధికారినాయకులు ప్రత్యేకముగా— ప్రతిగ్రామమందును మంచి విద్యావంతులను ధర్మశీలురునగు వారిని చేర్చి గ్రామోద్ధరణ సంఘముల నేర్పరచి వారినిర్వహణమందు పైన సూచించబడినట్టి పనులు జరిపించుటకు ప్రయత్నము చేసినచో పైచెప్పిన ప్రభుత్వశాఖలన్నిటిఅధికారులుకూడ సంతోషముతో తోడ్పడగలరు అన్ని గ్రామములలోను అధికారులే స్వయముగా ఈపని చేయవలయుననిన చాలాకష్టము, యెక్కువకాలముపట్టును. కావున ప్రజాహితనాయకులును ఈభారమును వహించినచో వారికి ప్రాపిద్దుపోవుటకు మంచి గౌరవమైనపని చిక్కినట్లగును. రాష్ట్రమునకు మంచిలాభము చేకూరును. నిజముగా సాధ్యమైనంత ఎక్కువమంది అన్నలగు రాష్ట్రీయులకు సేవ చేయగలిగిన వివేకవంతులగు విద్యావంతులందరును అఖిలనిజాంరాష్ట్రీయ గ్రామోద్ధరణసంఘమును స్థాపించుటను గూర్చి ఆలోచించదగినది.

ఆంధ్రుల చరిత్రము

(౫వ భాగము)

కాకతీయాంధ్రయుగ చరిత్రము

ఆంధ్రుల చరిత్రము సమగ్రమయినది పది (౧౦) సంపుటములలో ముగియుచున్నది. ఒక్కొక సంపుటమున ౪౦౦ పుట లుండును. "కాకతీయాంధ్ర రాజయుగ చరిత్ర" ఐదవ భాగముగా ముద్రితమగు సంపుటమును ముందుగా ప్రకటింపవలెనని మిత్రులు కొందరు కోరినందున దీనిని ముందు ప్రకటింప నిశ్చయించితిని. రెండు భాగముల కొక సంపుటము. చొప్పున ౧౦ సంపుటములు ప్రకటింప బూనుకొన్నాను.

ఇరువదియైదు సంవత్సరముల క్రిందట ప్రకటింపబడిన చరిత్రములో గాయున నేకసంగతులు లలో సంస్కరించుటయే గాక ఇప్పటివఱకు వెలువడిన యనేక నూతన చరిత్రాంశములను జేర్చి నూతనవిధాన రచనలతో వలచారుకట్లు గా సిద్ధము గావింపబడిన యీ యపూర్వ చరిత్రములోని యీయైదవ సంపుటము పునర్ముద్రణమున కీయబడినది.

ఇందు క్రీ. శ. ౧౧౦౦ మొదలుకొని క్రీ. శ. ౧౩౨౩ వఱకు రెండు వందల సంవత్సరములకు పైమిం కాలములో "కాకతీయాంధ్ర సామ్రాజ్య" మెట్లు మొలకెత్తి యెట్లు ప్రవర్ధమానమై, మహావృక్షమై, యెట్లు శాఖోపశాఖలలో విస్తరించి ఒక్కవెలుగు వెలిగి, యెట్లస్తమించినదో యావిశేషమంతయు గలదు.

ఆంధ్రప్రజల పురోభివృద్ధికొఱకే తన జీవితమంకితము గావించుకొన్న ఈ చరిత్రకారుడు నలువది యేండ్ల సంవత్సరములలో గడించుకొన్న తన యనుభవ జ్ఞానముతో తాను రచించిన యాంధ్రులచరిత్రము ౧౦ సంపుటములను స్వాంధ్రులకు తన జీవిత కాలములోనే స్వల్పమూల్యమునకే లభ్యమగునట్లు చేసి ముద్రింపదలచినాడు కావున సాంధ్రసోదర సోదరీమణులు ఎల్లరు నీ మహోద్యమమునకు చేయూతనిచ్చి తోడ్పడవలయునని ప్రార్థించుచున్నాడను. ఇందు అనేక పటములను సంచరించిన మహాపురుషుల యొక్కయు, వీరనారీమణుల యొక్కయు వృత్తములు మిక్కిలి మనోహరములుగా వర్ణింపబడినవి. మరి, సాంఘిక పరిణామ చరిత్రము గూడ విస్తరింపబడినది. అనేక వింత విషయములు గూడ గలవు. ఆంధ్రదేశమున బుట్టిన ప్రతి గృహస్థుని యింటను ఈ యాంధ్రుల చరిత్ర సంపుటము అలంకరింపదగినవిగా నున్నవి. ఇట్టిపుస్తకము మీ కెన్నడు లభింపబోదు

దీనివెల 2 రూపాయలు మాత్రమే.

ఒక్కరూపాయ ముందుగా చెల్లించినవారికి లేక మనియార్డరు ద్వారా పంపినవారికి అన్నిఖర్చులు మేము భరించి పుస్తకము అక్టోబరు నెలాఖరులోపల పంపగలము. ఇందు మూలము గా చేరిక చేయుచున్నవారిని ఇంకా చిత్రములు కూడ కొన్ని ముద్రింపబడినవి.

రూ 110 లు ఇచ్చినవారు [illegible] పోషకులు గను, రు 25 లు ఇచ్చినవారు పోషకులుగను, రు 12 లు ఇచ్చినవారు ఆశ్రితులుగను గ్రహింపబడి వారినామములను ఈ సంపుటములలో ప్రకటింతుమని మనవిచేసికొనుచున్నాను.

నిజాం రాష్ట్రీయులు శ్రీయుత సురవరం ప్రతాపరెడ్డి బి. ఏ., బి. ఎల్., గారికి సొమ్ము చెల్లించి నెను పొందగోరుచున్నాను

అచ్చుకమునకు సిద్ధముగానున్నది

శ్రీ నిజామాంధ్రీయ

ధాతసంవత్సర పంచాంగం

పైని చెప్పబడిన పంచాంగమితర పంచాంగములకన్న క్రొంగ్రొత్త విషయములగూర్చి గోలకొండ పత్రికలో ప్రకటింపబడినది. సర్వసాధారణము లగు తిథి,వార,నక్షత్ర, యోగ, కరణాదులేకాక సర్వశ్రేష్ఠభపాద ప్రతివార దుర్ముహూర్తములు సూర్యోదయాస్తమయ గంటలును, మరియు నేకాదశి మున్నగు వ్రతాదుల నిర్ణయములు, వివాహకమితులు, [illegible] తాత్పర్యము, [illegible], ద్వాదశరాశిఫలములు. మాసఫలములు, వర్షయోగములు, ఫలలు, ముందు రాబోవు ఈశ్వర సంవత్సర ఫలసహితముగను పెక్కు విషయములను సశాస్త్రముగా నిర్ణయింపబడినది. ఇద్దానివెల ప్రతి ౧కి 0-1-6. టపాద్వారా తెప్పించుకొనువారికి 0-2-0 అణాల తపాలబిళ్లలుపంపవలయును. 12 కి వెల 1-0-0, 100 కి పైగనుకొనువారికి వెల ప్రత్యేకము

వలయువారు:—

శ్రీ నిజామాంధ్రీయ పంచాంగకర్త, వే. వి. రాజేశ్వరశర్మ, జ్యోతిర్విద్యాలయము, శంకరంపేట, తా॥ అందోలు, జిల్లా మెదక్, నిజామాబాదు

మ. ఘ. వ. ప్రభువుగారి జన్మోత్సవము

పలుచోట్ల వైభవములు

ఫతేమైదానులో

గత సోమవారమునాడు ఉదయము ఫతే మైదానులో మ. ఘ. వ. నిజాం ప్రభువుగారి జన్మోత్సవ సందర్భమున సైనికుల సలాం జరిగిన వార్తను యిదివరకు పత్రికలో నిచ్చియుంటిమి. ఆ సందర్భమున ప్రధాన సేనానాయకుడను యుగరాజు, వాలాషాన్ మేజర్ జనరల్ ప్రిన్స్ ఆజంజాహీ బహాదర్ గారు యీ క్రింది వినతిపత్రమును సమర్పించినట్లు ప్రభుత్వ ప్రకటన శాఖవారివలన తెలిసినది:—

వినతి పత్రము

"మహాఘనత వహించిన ప్రభుసత్తమా,

ఏలినవారి పుట్టిన పండుగరోజున, ప్రధాన సేనానాయకుడనైనందున నేను ఏలినవారి యెడ భక్తిగల సేనలు హృదయ పూర్వకముగ సంతోషించుచున్నవని విన్నవించుట నాకు గొప్పగౌరవ మబ్బినట్లుగ భావించుచున్నాను. మహాఘనత వహించిన ఏలినవారి జన్మోత్సవము యీసారి రాజభక్తిగల తమ ప్రజలకు యిదివరకు జరిగిన వాటికంటె యెక్కువ సంతోషకరము. ఏలనగా, అది ఏలినవారి రజతోత్సవము జరుగగల సంవత్సరమందే సంప్రాప్తమైనది.

మ. ఘ. వ. ఏలినవారు హైద్రాబాదు రాష్ట్రమును 25 యేండ్లకాలము పరిపాలించినారు. ఈ సాటిలేని యేండ్లలోను రాష్ట్రమునకు లభించిన అభివృద్ధి, దాని చరిత్రలో మరేకాలములోగాని కలిగిన అభివృద్ధికంటె చాల గొప్పదై యున్నది.

ఏలినవారి పాలనము జరిగిన యీ 25 సంవత్సరములలో ఏలినవారి దేశమునకేగాక రాజవంశమునకుగూడ గౌరవము వృద్ధిజెందినది.

మ. ఘ. వ. యేలినవారు తమ సేనల అధికారుల యొక్కయు, సైనికుల యొక్కయు క్షేమమునుగూర్చి జూపిన శ్రద్ధ యెల్లప్పుడును ఫలించుచునే యుండెను.

మ. ఘ. వ. యేలినవారియెడల నేడు క వాతు చేయుచున్న సేన తమయెడను, తమరాజవంశముయెడను యెంతమంచి భక్తి విశ్వాసములుగలదై యెంత సంతృప్తితోను, ఆనందముతోను సలాము చేయుచున్నదో చూడుడు.

ఈ శుభ జన్మోత్సవ సమయమున యీ సేనయందలి అన్ని శాఖలను మ. ఘ. వ. యేలినవారు దీర్ఘాయుష్మంతులై సుఖముగలవారై, తమ ప్రజలను [illegible] కాలము పాలించునట్లు ఆయురారోగ్యముల నొసగవలెనని భగవంతుని ప్రార్థించుచున్నది."

మ. ఘ. వ. ప్రభువుగారి ఉత్తరము

పై వినతిపత్రమునకు ప్రభువుగారు క్రిందికి గ ప్రత్యుత్తర మిచ్చిరి:—

"మా జన్మదినోత్సవ సమయమున సేనల పక్షమున నీవునాకు విన్నవించిన సంతోష సమును శుభాకాంక్షలను మేము చాల అభినందించుచున్నాను.

సలాము చేయుచున్న సేనల యుడుపులను చూచినను, యీనాటి లక్షణములను చూచినను చాల హృదయంగమముగ నున్నవి. హైద్రాబాదు రాష్ట్రము యొక్క సేనలనుజూచి గర్వించుటకు అన్ని విధములు సహేతుకమైనవని మేము తెలుపుచున్నాము. మా సేనలకుగల రాజభక్తి విశ్వాసములు నేడు వచ్చినవికావు. చిరకాలాగతమైన సంప్రదాయము. శాంతి కాలమునను, యుద్ధ కాలమునను కూడ యీ భక్తి విశ్వాసములకు అనేక పర్యాయములు రుజువు కనబడినది. ఇప్పుడు "స" కేటగిరీ యూనిట్లు సామర్థ్యము యుద్ధదినయూ అంతటిలో యొక్కడనూని యే యూనిట్లుకూ తక్కువకాని సామర్థ్యమునకు తీసిపోదని తెలిసికొని మేము చాల సంతోషించుచున్నాము. దీనికికారణము చాలవరకు ప్రధాన సేనానాయకుడును, అతని క్రింది అధికారులును అయియున్నారు. ప్రధాన సేనానాయకుడు తన సేనల విషయమై చాలముఖ్యమైన శ్రద్ధ జూపుచున్నాడు. ఆయన క్రింది అధికారులు అనుకరణ తో యిప్పటులో చాలసమర్థులు. మా సేనలకు మాయందు సంపూర్ణ భక్తి విశ్వాసము లుగలవని మేము సంపూర్ణముగ విశ్వసించియుందుము. ఆ సేనలను మేము సంపూర్ణ ప్రేమతో ప్రేమించుచున్నాము. ఆ సేనలు చక్కగా పోషించబడవలెననియు, అవి యిప్పుడు ప్రకటించిన సామర్థ్యము చెడకుండ సంరక్షించబడుటయేగాక యింకను వృద్ధి చేయబడవలెననియు మేము యిప్పటికిని లేపటికినికూడ కోరుచున్నాము. మా పరిపాలనా ప్రారంభమునుండియు మేమీయుద్దేశ్యముతో మనస్సులో నుంచుకొనియుంటిమి. ఆపరిపాలన ప్రారంభమై నేటికి 25 యేండ్లు ముగిసినవిగదా!

తుదకు మాయాశిస్సు యేమనగా, మాసేనలు తమ దేశమునకును తమ ప్రభువునకును సేవ జేయుటకు భావికాలమున అన్నివిధముల అవకాశము చేకూరునుగాక, అది యతోధిక సంతస మనుభవించునుగాక! మా సేనలు సంతృప్తిగలవై ప్రభువునెడ భక్తివిశ్వాసములు గలవై ప్రాచీనమునుండి వచ్చుచున్న చారిత్రిక సాంప్రదాయమును నిలుపుకొనుటకన్న మాకు ఆనందదాయకమైనది మరియొకటిలేదని నమ్ముడు!"

* * * *

పేటా బురుజులో

హైద్రాబాదు నగరమందే పేటా బురుజు పెరేడు మైదానములో మ.ఘ.వ. నిజాం ప్రభువవారి జన్మదినోత్సవ గౌరవార్థము నగర రక్షక భటుల పెరేడు జరిగెను. ముదరాస్ కొత్వాలు లెఫ్టినెంట్ సయ్యద్ మహమదహుసేన్ గారు పెరేడుకు నాయకత్వము వహించిరి. ఆ సేవలు ప్రభుత్వాధికారులును, గొప్ప గొప్ప జాగీర్దారులు మొదలగువారును, నగరములోని గొప్పవారును చూచుటకు వచ్చిరి. కొత్వాల్ సా॥ నవాబ్ రహమత్ యార్ జంగ్ బహదర్ గారు పెరేడు ప్రారంభించుటకుముందు మైదానమునకువచ్చి యేర్పాట్లన్నియు [illegible].

మహారాజా సర్ కిషన్‌ప్రషాద్ బహదర్ గారు ఉదయము 8గం॥ల సమయమునకు సంగానే కార్యక్రమము గడియారపు గంటలప్రకారము సకాలమునకు జరిగిపోవు చుండెను. ప్రభుభక్తి సూచకములను తోపులు వేయబడెను. తర్వాత మ.ఘ.వ. ప్రభువరేణ్యునికీర్తియు ఖాదోశ్వైర్యములు గోరుచు ఘనప్రార్థన చేయబడెను. పోలీసులు పదవిన్యాసము సంపూర్ణమైనతర్వాత పోలీసులు దీర్ఘవ్యాజ్యము ప్రకారము తెలిపారసలు చేసుకొనిరి. మహారాజా కిషన్ ప్రషాద్ బహదర్ గారు పెరేడునుజూచి సంతసించినవారై నగరరక్షకులను మ. ఘ. వ. ప్రభువుగారియెడను వారివంశీయుల యెడను నగల భక్తివిశ్వాసములను మెచ్చుకొనిరి.

పెరేడు ముగిసినపిమ్మట నవాబు రహమత్ యార్ జంగ్ గారు వచ్చినఅతిథులకు అట్ హోం గావించిరి. సల్లగురుడు కలిసి ఫోటో దీయించుకొన్న పిదపనాటి కార్యక్రమము ముగిసెను.

* * * *

ఈవర్క వనములో విందు

మ. ఘ. వ. నిజాం ప్రభువుగారి జన్మదినోత్సవ సందర్భమున గత సోమవారమునాడురాత్రి ఘనాపక్షాననములో గొప్పవిందు జరిగెను. అతిథులనేకులు ఆహ్వానించబడిరి. ఆ వనమునకు సుందరమైన యేర్పాట్లు చేయబడినవి. వనమంతయు విద్యుద్దీపముల ధగధగలతో దేదీప్యమానముగ నుండెను.

మ.ఘ.వ. నిజాం ప్రభువరేణ్యుడు వారి కస్యలతోకూడి 8½ గంటలకు వనముప్రవేశించగనే అందరును లేచి వందనము గావించిరి. కొన్ని నిమిషములైనపిమ్మట వాలాషాన్ మేజరు జనరల్ ప్రిన్సు ఆజంజాహీ బహదర్ గారును, సాహెబ్జాది ప్రిన్సెస్ దుర్రేషెహవార్ దుర్రుస్సా బేగంసాహెబా గారును, వాలాషాన్ కల్నల్ ప్రిన్సు మొఅజంజాహీ బహదర్ గారును, సాహెబ్జాది ప్రిన్సెస్ నిలోఫర్ ఫరహత్ బేగంసాహెబా గారును, సాహెబ్జాదా నవాబు బసాలత్ జాహీ బహదర్ గారును వచ్చిరి. మ.ఘ.వ. నిజాం ప్రభువుగారు వచ్చి సుందరముగ నలంకరింపబడియున్న సింహాసనమున ఆసీనులైరి. సివిల్ ఆఫీసర్లందరు తమతమ శేర్వాణీలతో యూనిఫారములతో అత్యద్భుతమగు ఒక క్రొత్తకళను సమకూర్చిరి. మిలిటరీ ఆఫీసర్లు నల్లటియూనిఫారములు ధరించియుండిరి. సివిల్ ఆఫీసర్లు షేర్వాణీలు, పూగ్రీలు, దస్తారులుధరించి, నడుములకు బెల్టులు ధరించిరి. మిలిటరీ ఆఫీసర్లు రేస్ తలపాగాలను ధరించియుండిరి.

9 గంటలవేళ అక్కడికి వచ్చినవారందరును ప్రభువుగారికి నజర్లను సమర్పించిరి. ఈ కార్యక్రమము ఒక అరగంటకాలము జరిగెను.

ఆపైనతర్వాత హిందూస్థాని సంగీత కాలక్షేపము కొంతసేపుజరిగెను. మ. ఘ. వ. నిజాం ప్రభువుగారురచించిన గజళ్లు పద్యములను గాయకులచే పాడబడినవి.

తర్వాత మ. ఘ. వ. నిజాం ప్రభువుగారును, అతిథులును విందుకుపోయిరి. 200మంది విందుకుడిచిరి.

రాత్రి 10 గం. 15 ని. లకు ముగిసెను. మ. ఘ. వ. ప్రభువుగారు కొంతకాలము అచటనే మిమియానాలో కూర్చుండి తిరిగి ప్యాలెస్ కింగ్ కోఠీ వగరుకుపోయిరి. ప్రభువుగారు లేచిపోవునప్పుడు అందరును సలాము చేసిరి.

విందుకువచ్చినవారిలో కొందరు ముఖ్యుల పేర్లు యీ క్రింద తెలుపబడుచున్నవి:—

మహారాజా సర్ కిషన్‌ప్రషాద్ బహదర్, నవాబ్ సాలార్ జంగ్ బహదర్, నవాబు గాజి జంగ్ బహదర్, నవాబ్ సర్ అక్బర్ హైదర్ నవాజ్ జంగ్ బహదర్, నవాబ్ అలీ యావర్ జంగ్ బహదర్, నవాబ్ అకీల్ జంగ్ బహదర్, నవాబు మెహదీయార్ జంగ్ బహదర్, రాజా ధన్‌రాజ్ బహదర్, నవాబు సర్ [illegible] జంగ్ బహదర్ నవాబు సర్ నిజామత్ జంగ్ బహదర్, జహీరుద్దీన్ ఖాన్—నవాబ్ ఫఖ్ర్ యార్ జంగ్—మిర్జాయార్ జంగ్—హోష్‌యార్ జంగ్—[illegible] జంగ్—[illegible] యార్ జంగ్—అష్రఫ్ యార్ జంగ్—నాజర్ యార్ జంగ్ — ముసాహిబ్ జంగ్ బహదర్లు, రాజా బహదర్ వేంకటరామారెడ్డి, రాయ్ బిశ్వేశ్వరనాథ్, పండిత [illegible], కృష్ణమాచారి, జి. రఘునాథ్ మల్, [illegible] మోతీలాల్.

* * *

పసూల్పుర

ఇక్కడ [illegible] జనరంజకమైన వేడుక జరిగెను. [illegible] మనోహరముగ నలంకరించబడెను. ప్రభువుగారి పటమును పూలమాలలతో నలంకరించిరి. ప్రభువుగారి గుణగణములు విశేషముగా పొగడబడెను. వచ్చినవారందరును లేచి నిలుచుండి ప్రభువుగారికి దీర్ఘాయురారోగ్యైశ్వర్యములను గోరుచు భగవంతునకు ప్రార్థన చేయబడెను.

* * *

ప్రభువుగారి జన్మదినోత్సవపు [illegible] రాత్రిని 8 అబాను 1345 శుక్రవారమునాడు నిజాం కాలేజి మైదానములో జరిపెదరని యిప్పటికి యం. హాకీగారు ప్రకటించుచున్నారు. [illegible] సంబరములకు అనేకవిధములుగు యేర్పాట్లు చేయబడుచున్నవి.

—

బి. యస్. మూంజే గారు


అఖిలభారత హిందూ సైనిక కళాశాల

జులైలో ప్రారంభమగుకొనవచ్చును

నాసికలో డాక్టర్ బి.యస్. మూంజే గారు స్థాపించదలంచిన అఖిలభారత హిందూ సైనిక కళాశాలకుగాను ఇప్పటికే రూ. 125000 లు వసూలైనవి. ఇంకొక రూ. 75000 వసూలైనచో ఆకలలో వారు తప్పక ఆ కళాశాలయొక్క ప్రారంభించవచ్చును.

—

శ్రీమతి కౌసల్యాదేవిగారి హరికథలు



పీలుఖానా వైశ్యబృందముచే 6-9-35 మొదలు క్రమముగా శ్రీమతి కౌసల్యాదేవిగారిచే, రుక్మిణీకల్యాణము, పాదుకా పట్టాభిషేకము, జయప్రద, సావిత్రి హరికథలు చెప్పించబడెను పంచాయితీ వాడలో సభాభవనమంతయు స్త్రీపురుషులచే క్రిక్కిరిసి యుండెను. పలువురు స్థలము లేక విఫలమనోరథులైరి.

సావిత్రి కథనాడు ప్రేక్షకులు మిక్కుటముగా విచ్చేసిరి. మహారాజశ్రీ బి. వెంకటేశ్వరరావు హైకోర్టు వకీలుగారు స్త్రీవిద్య విషయమై ఉపన్యసించిరి. ముఖ్యముగా హైదరాబాదులో వైశ్యస్త్రీవిద్యా విషయమున పాటుపడవలెనని తెలిపిరి. పీలుఖానా వైశ్యసంఘమువారి తరఫున, శ్రీమతి దేవిగారికి 100 రూప్యములు 1 ఉంగరము నొసగుటయు ఇవ్వబడెను. మహారాజశ్రీ ఉప్పల వెంకయ్యగారు స్త్రీవిద్యాభివృద్ధికై 116 రూపాయలను విరాళము చేయుచు దానశీలత్వమును చెల్లడించిరి. ఇదిగాక భక్తాదులు కల్యాణ సమయమునందు బహుమతులు చేసిరి.

శ్రీమతి కౌసల్యాదేవిగారు కథాసందర్భమున స్త్రీవిద్యా విషయమై ఉపన్యసించుచు, మనభారత నారీమణుల ప్రభావము గూర్చి చెప్పిరి.

అశ్వ గ్గ బజారు

ఇచ్చట వైశ్యులు 1-9-35 నాడు జయప్రద హరికథ చేయించిరి. 5,6 వేలమంది విచ్చేసిరి. అప్పుడు స్త్రీకొరకు ఏర్పాటు చేసిరి.

6/9/35 రుక్మిణి, 9/9/35 పాదుక, 13/9/35 జయప్రద, 15/9/35 సావిత్రి

వ్యాఖ్యలు

ఆవేశము——ఉద్రేకము

మొన్నటి గణేశోత్సవములలో సర్ మిర్జా ఇస్మాయిల్——ప్రధానమంత్రిగారు పాల్గొనినారు. మరియు జహాంగీర్ (ముస్లిం) బాలభటులు కూడ పైయుత్సవములలో చాల సహాయపడినారట.

మన నాంపల్లిలోకూడ మనముస్లిములగు అనేక మసీదులను, జానుమలను సరిగుంచు, దానము చేయుచు ముసల్మానుల ఉత్సవములలో పాల్గొనుచున్నారు.

ఈ యుభయులను మన కార్యకర్తలు కూడా ఇటీవల మనరాష్ట్రములో అందరును ముసల్మాను అధికారులు గణేశోత్సవములలో పాల్గొనినారని వింటిమి.

హిందువులను, ముసల్మానులను పరస్పర మహోత్సవములలో పాల్గొనుచున్నచో ఇక వీరలు పగులగొట్టుకొనుట కవకాశముండదు. ఇటీవల (అనగా సికింద్రాబాదులోని లాలీ యుద్ధానంతరము) మనరాష్ట్రములో హిందూ ముసల్మానులలో ఐకమత్యమును ప్రకటింపజేయుటకు కొందరు అధికారులు మంచిమార్గము కనిపెట్టినారు. ఈభావమంతటను వ్యాపించుగాక.

తిరువాన్కూరు రబ్బరు

మొత్తము ఇండియాదేశమందున్న రబ్బరు చెట్లు 137000 ఎకరములలో నున్నవి అందులో నూటికి 75 పాళ్లు తిరువాన్కూరు రాజ్యములో నేయున్నవి. అనగా 95600 ఎకరముల భూమిలో రబ్బరుచెట్లు పెంచబడు చున్నవి కావున తిరువాన్కూరులో రబ్బరుపరిశ్రమ ప్రారంభమైనది సైకల్, మోటారుకార్లు, వర్షాకాలపుకోట్లు, ట్యూబులు, బొమ్మలు మున్నగునవి తయారగుచున్నవి. విదేశములకుగూడ ఎగుమతి కాగలవు ఇది నిజమైన దేశాభివృద్ధి లక్షణములలో నొకటి

తిరువాన్కూరు కాగితములు

తిరువాన్కూరులో అడవులు విశేషము. అచ్చట కాగితపరిశ్రమ ప్రారంభింపనున్నారట అయితే మనరాష్ట్రములో కాగితపు పరిశ్రమ చాల అవసరము అనుకూలము ఈవిషయము మేము ఎందుకంటే దూరదర్శులము. సూచించియుంటిమి కాగితపు పరిశ్రమ అనేకోపయోగకరమైనది కాలనిజాంగారి కాలములో ప్రారంభించియుండిరి కాని యింతవరకేమియు కాలేదు. ఏమైనప్పటికిని మనము తిరువాన్కూరు ముందడుగు వేయుచున్నది

ఒకటిన్నర కోటి

జార్జి చక్రవర్తిగారి రజతోత్సవ సందర్భములో హిందూస్థానములో ఒకటిన్నరకోటి రూపాయలు (10లక్షల సవరనులు) ప్రత్యేకముగా స్త్రీల కొరకు వసూలు చేసినారు. అందులోనుండి కేవలము స్త్రీల ఆరోగ్యముకొరకై వినియోగింతురు. మనదేశములో సగటు ఆయుఃప్రమాణము 23 ఏండ్లే. కావున ఆరోగ్యాభివృద్ధి చాల అవసరము ఇది మంచిపనియే

అయిదువేల రూపాయల ఆశతో ఒకయువకునికి విషముపెట్టుట

డాక్టరు జైలుకు రిమాండు చేయబడుట

అయిదువేల రూపాయలువచ్చునను ఆశతో ఒకయువకునకు విషముపెట్టినారను నేరముపైన ఒకడాక్టరును అతని ఇద్దరు అనుచరులనువిచారణక్రింద జైలుకు రిమాండు చేసినారు మూడవవానిని క్షమింతుమని వాగ్దానముచేసి సాక్షిగా ఉపయోగించుకొన బోవుచున్నారు.

పోలీసువారు చాలానులో చెప్పిన సంగతులేమనగా.—

జన్నా నారాయణ అనునతడు కోమటికులస్థుడు లక్షరూపాయలుకల సంపన్నుడు, ఆస్తియజమానుడు అతడు చనిపోయిన తరువాత అతనికుమారుడు జన్నా జిడికంటిరాములు ఆస్తిని స్వాధీనపర్చుకొనియుండెను ఇతడును సంతానములేకుండ చనిపోయెను ఇతని భార్య రుక్మిణమ్మ ఏడుఎనిమిగి సంవత్సరములకుపూర్వము, మద్రాసుకాపురస్థుడగు బిరలుఅనువానికుమారుని పెంచుకొనెను దత్తస్వీకారముచేసికొనెను అప్పుడు అబ్బాయివయస్సు 16సంవత్సరములు ఆతనిపేరు జన్నానారాయణ అనియేపెట్టుకొనిరి దత్తుజరిగిన ఆ యిదారు సంవత్సరముల తరువాత రుక్మిణమ్మ చనిపోయెను తరువాత దత్తుడు యింకనుచిన్నవాడయినందున నరసింగరాజా, గోపాలశెట్టి, దత్తునిజనకతండ్రి బిరలుఅనునతడు, మునిబయ్య అనువారు ఈఆస్తికిట్రస్టీ (రక్షకు)లుగానేర్పడిరి వీరియాజమాన్యమున వ్యవహారములు జరుగుచుండెను రుక్మిణమ్మ జన్నానారాయణును దత్తుచేసికొన్న కారణమున, నిందితులగు జన్నాకేశవులు, జన్నామత్త్యయ్యయును జన్నానరసింహులు (అనుసాక్షియు) ఆస్తిలో భాగము దొరకు నేమోఅను వాశను కోల్పోయిరి లాటికి యీవిషయము చాలకష్టముగానోచెను రుక్మిణమ్మచనిపోయినతరువాత, నిందితులగు జన్నాకేశవులు, జన్నామత్త్యయ్య అను వారల (ప్రోత్సాహముపైన)పై కోర్టునందుజన్నానరసింహులు హైకోర్టులో జన్నా నారాయణపైన దావాచేసెను అదావాను వాది వదలుకొన్నందున ఆర్యవహారము సమాప్తమైనది ఆదావాజరుగుచుండినకాలములో పైవారు జన్నా నారాయణపైన భూతప్రయోగము (బాణా,చేయించుటకు ప్రయత్నించిరి కానిఆప్రయత్నము సఫలముకాలేదు మొదటినిందితుడు, తనకుమారుడగు ఇంటివానిండిదుని వివాహము ఒంయినదలచువారి అప్పులపాలయ్యెను లప్పులవాండ్లుబాధించసాగిరి ఇతరసాహుకార్ల ...డి అప్పు దొరకనందున జన్నానారాయణ ... ప్రయత్నించిరి ... కొనలేదు ఆస్తిరెండవవానిలో ... స్వాధీనము, జన్నానారాయణ అప్పు యియ్యకనిరాకరించుట ఈరెండు కారణములు ఏకీభవించనందున, మొదటినిందితుడగు డాక్టరు లక్ష్మయ్యను (ఇతడు వారిమిత్రులో) భోజనపుసప్పులు మొదలైనవి కొనుచుండెను) తనరసాయనములో చవులలో కలుపుకొని,విష ప్రయోగమును ద్వారా జన్నా నారాయణను గురుపట్టించునట్లు ఏర్పాటుచేసిరి జన్నా నారాయణకు డాక్టరులక్ష్మయ్యకు స్నేహము లవడు. ఇతని వైద్యశాలకు అప్పుడప్పుడుపచ్చుచు పోవుచుండెను ఈప్రయత్నమునకు మొదటినిందితునినిందితుడు డాక్టరులక్ష్మయ్యకు అయిదువేల రూపాయలుఇచ్చెదమని వాగ్దానముచేసి, తదనుసారము మొదటినిందితునకు కేశవులు, మూడవ నిందితుడగు డాక్టరులక్ష్మయ్యకు అయిదువేల రూపాయలు ఇచ్చెదమని (ప్రామిసరీనోటు) వ్రాసియిచ్చెను ఈవిధముగా వాగ్దానములు పూర్తియైన తదుపరి కార్యాచరణము ప్రారంభమైన విషమేమనగా—

డాక్టరులక్ష్మయ్య తనస్నేహితుడగు బాలరాజయ్యకు పైన చెప్పిన ప్రామిసరీనోటు వ్రాయ ...దువప్పుడు తనరహస్యముచెప్పి అతనికి వక ...

కొల్పుఆయుధముల బాగుచేయించుకొనుట

(ఒక అనుభవశాలి)

బ్రిటిషు ఇండియాలో నున్నట్లు, లైసెన్సు (అధికారపత్రము) పొందనిదే ఎవరును ఆయుధముల ధరించకూడదనియు ,తమవద్దనుంచుకొనగూడ దనియు నిర్బంధము శాసనపూర్వకముగా, మనరాష్ట్రములో లేదు ఆయుధములను ఆత్మరక్షణముకొరకు దగ్గరనుంచుకొను అధికారము ప్రతిపౌరునకును నాగరకరాష్ట్రము లన్నిటిలోనున్న విధముగానే మనరాష్ట్రములోగూడ అవిచ్ఛిన్నముగా నేయుండెను

అయినను మనప్రభుత్వమువారు దేశకాలపరిస్థితులనుబట్టి, ఆయుధధారణము విషయములో కొన్ని నియమములు ఏర్పరచుట అవసరమని భావించి "ఆయుధముల నియమములు" (కవాయద అస్లహా) అనువానినిరచనచేసి ... వాటినుండి అమలులోపెట్టిరి ఈ నియమములప్రకారము, "ఆయుధములు"అనగా తుపాకులు మొదలగు కొల్పునట్టిఆయుధములనిఅన్వయించబడినదికనుకకత్తులుమొదలైనవిఏనిలో చేరవు వానికట్టినిర్బంధములు ఈనియమముల నుబట్టి విధింపబడలేదు ఇట్టివి తమవద్ద వున్నవారు వెంటనే ప్రభుత్వము వారికి తెలిపి వాటివిషయమున అధికారపత్రము పొందవలయుననియు, ఇట్టిఆయుధములు కలవారు యితరులకు విక్రయించినను, వేరువిధముగా ఇచ్చివేసినను తాత్కాలికముగా అప్పగించినను ఇవ్వువారును, పుచ్చుకొనువారును ఈవిషయమును ప్రభుత్వమువారికి తెలుపవలయుననియు ఆజ్ఞాపింపబడినది ఈనియమములలో తమవద్దనున్న ఆయుధములను బాగుచేయించుకొనుటకొరకు ప్రభుత్వమువారి అంగీకారము పొందవలయుననునిర్బంధమునులేదు పైనచెప్పిన నియమములు ప్రభుత్వమువారు జారీచేసినవి, కాని శాసనసభవలన శాసనము (ఖానూను)ద్వారా ప్రజాభిప్రాయము పొంది విధింపబడినవి కావని ఆనియమములు చట్టములు కావనియే తెలియుచున్నది.

లేయిరూపాయలు ఇచ్చెదనని ఆశపెట్టి తన్నుతోడుగా జేసుకొనెను తరువాత జన్నానారాయణకు ఒకసారి వజ్రపుపొడి తాంబూలములోను మూడుసేలాలుగోరుపెట్టి యిచ్చెను కానిఅది పనిచేయలేదు తిరువాత కొరకు ...డి అతలను తెలియకుండగానే జన్నానారాయణ శరీరముపైన జేసెను దానివలన ఒతనిశరీరముపైన దురద, దద్దురుఅరంభమైనవి అందుపైన డాక్టరు లక్ష్మయ్య స్ప్రిట్ట్ ... తెచ్చి, 17మొహరంనాడు సాయంత్రము 5-6గంటలవేళ మూడుచాపులీ వర్యాజా లోపలకున్న తనవైద్యశాలలో జన్నానారాయణ కొంతసేపటిలో ... జన్నానారాయణ శరీరములోవ్యాపించి ఆయాసపడనారంభించెను? ఈచిచ్ఛిమింగ నుండి తెలివితప్పి క్రిందపడెను అతనిని ఇంటికి పంపించిరి డాక్టరు వ్యాధిపెరుగుచున్నదిచెప్పెను కాని ప్రాణములు నిలువలేదు ... జన్నానారాయణ చనిపోయెను డాక్టరు శవపరీక్ష చేసెను విషప్రయోగము వలన మరణమునంభవించినదని తేలెను రాసాయనిక పరీక్షకు శరీరభాగములు, మొదలగు అవయవముల పరీక్షించి, స్ప్రిట్టుయాసిడను లోపలకుపోయినదని స్పష్టపరచెను డాక్టరు లక్ష్మయ్య యింట్లోప్రామిసరీనోటు దొరికెను కనుక మొదటి ముగ్గురునిందితులు అస్తిపోయినదను మనస్తాపముచేతను మూడవ నాలుగవనిందితులుఅయిదువేలరూపాయలఆశవలనను విషముపెట్టి జన్నానారాయణ మృతిని కలిగించినవారవుదురని పీనికిమించకపోలేనని పోలీసువారు కోరిరి చనిపోయినవాని వారసులు నిందితులను శిక్షచేయుటకు కావలెనని కోరిరి.

ఏమ్మట కొంతకాలమునకు ప్రభుత్వమువారు తమక్రింది యుద్యోగస్థులచేత గస్తీ ... నీనట్టును, ఇట్టి ఆయుధముల బాగుచేయించుకొనగోరినచో ప్రభుత్వమువారి అంగీకారము పొందవలసియున్నట్లును ఇటీవల సాక్ష్యముచేత కనుకలన తెలియవచ్చినది కనుక ఈవిషయమున ఆయుధములు నగరములో బాగుచేయించుకొనగోరువారికి ఉపయోగముగానుండుటకై ఈయంశములనన్నిటిని తెలియపరచుటబాగని తలచి ఈవ్యాసము వ్రాయనైనది

ఆయుధముల బాగుచేయించుకొనగోరువారు మొదట కొత్వాలుగారివద్ద తమవద్దనున్న అధికారపత్రముయొక్క అసలుగాని నకలుగాని జతపరచి, ఫలానిఫలాని ఆయుధములు బాగుచేయించుకొనవలసియున్నదని దరఖాస్తులు దాఖలుచేయవలయును దానిపైనవారముంజూరియిచ్చెదరు పనిపూర్తియగుటకు రలేక 7దినములు పట్టవచ్చును అయినను మంజూరి యిచ్చినసంగతి దరఖాస్తుయిచ్చినవారికి తెలుపుపద్ధతిలేదు, కొత్వాలుగారు నరదు అమీనుసాహెబుగారికి హుకుమువ్రాసి పంపెదరు ఆతరువాత దరఖాస్తుయిచ్చువారు సదరుఅమీనుసాహెబు (హుసేనిఆలంవీధి) వద్దికిజెళ్లి దాఖలాచిట్టి చూపవలయును (ఈ దాఖలాచిట్టీ కొత్వాలుగారి దఫ్తరములో దరఖాస్తుయిచ్చినవారికి దొరకును) అందుపై సదరుఅమీనుగారు తమ జమాదారు వెంటనిచ్చి దరఖాస్తుయిచ్చినవారిని బాగుచేయవలసిన ఆయుధములనవా, ఆయుధములు బాగుచేయు కార్ఖానాకు పంపించెదరు అక్కడ కార్ఖానా యజమానితో మరల బాగుచేయుటకు ఎంతసైకమునకో నిర్ణయించుకొని ఆయుధములు కార్ఖానావారికి అప్పగించి వారుపెట్టినముద్దతు పూర్తియైనపిదప వారికిపైకముచెల్లించి ఆయుధములు తెచ్చుకొనవలయును ఇదివిధానము.

ఇక కార్ఖానాసంగతి ఆయుధముల బాగుచేయుటకు కార్ఖానాలు ప్రభుత్వమువారినుండి అధికారపత్రమును పొందినవిగానుండుట ఆవశ్యకముకదా ఇట్టి కార్ఖానాలు నగరములో రెండుమాత్రము కలవని సదరుఅమీనుగారివలన తెలిసినది తక్కువ కార్ఖానాలలో ఆడిగిన వారు ప్రభుత్వమువారి సెలవుకేనిది ... కొనరు ఈరెండు కార్ఖానాలు హుసేనిఆలం మహల్లాలోనే ఉన్నవని తెలియవచ్చినది ... రెంటిలో ఒకటే ముఖ్యమైనది ... నియు పోలీసు ఉద్యోగుల ... లిసినది అది కలాము ... పెద్దకార్ఖానాయే యజమాని ... యజమానుడు ... పనులచూపించి, నన్నుతన ... కార్ఖానా ఇట్టిది యొకటేకనుక ... తీ నేరముచేయుటకు అనకూలమైనట్లే ... గానావారు చెప్పినకొడ్డీ ... అని తలచెదరు

జిల్లాలలోనివారు ఆయుధముల బాగుచేయించుకొనవలసిన ... ఇట్టి ... లు ఉన్నవో లేవో ఇక ... ప్రజాలమునాని, లేదా ... హైదరాబాదులోనే ... చేయించుకొనవలయునుకదా ... జరగించవలసినదో ... మఱియొకసారి, కొత్వాలు ... జూరి తీసికొనుట మొదలగు ... నారై తేలికోవచ్చును, లేదా ... కొనవచ్చును ఈకరములలో కొత్వాలు ... ధరముకాలేము, కనుకఅమీను ... బాలా చురుకునగాన ... పని నిర్వహించుటయే కొనవచ్చినది దరఖాస్తులుయిచ్చినవారిని ... వదలేదు అయినను ... కొంత దీర్ఘముగానున్నదని కొంత ప్రముఖమైన కలవృదు జిల్లాలలోని ... వగరవాసులగు ఆంధ్రులనను ఈవ్యాసములోని పంకతులవలనఫీసగురులు తెలిసి ఆయుధముల బాగుచేయించుకొనుపద్ధతి ... నమ్ముదు ఈవ్యాసము ముగించుచున్నాను.

గట్టాచేయబడిన ప్రతిబేళ్లు

(ప్రభుత్వ ప్రకటనశాఖనుండి)

30 ... 1935 తో అంతమగువారములో 93 గట్టాలు చేయబడెను గతిసంవత్సరమునందు ... సరిపోవువారమునందు 1660 గట్టాలు తయారుచేయబడెను. ఈబురుజుల్లో నిప్పటివరకు తయారైనగట్టాలు 250899, గత సంవత్సరములో సరికాలమునకు సరిపోవుకాలములో తయారుకాబడిన గట్టాలు 250472

6 సెప్టంబరు1935తో అంతమగువారములో గట్టాలు తయారు చేయబడలేదు పోయిన సంవత్సరమందు ఈవారమునకు సరిపోవువారములో 1706 గట్టాలు తయారయ్యెను ఈబురుజులలో నిప్పటికి గట్టాలేమియు తయారుకాలేదు గతవత్సరములో నీకాలమునకు సరిపోవుకాలములో తయారైన గట్టాలు 1706.

1344 ఫ. షహరేవరు నెలలో ప్లేగుస్థితి

(ప్రభుత్వ ప్రకటనశాఖనుండి)

ఈనెలలో హైదరాబాదు నగరమును సరిహద్దుగ్రామములును పూర్తిగా ప్లేగులేక యుండినవి

గత అయిదేండ్లలోని షహరేవరునెల ప్లేగు నివేదికలో ప్లేగులసోకినవారును, అందువలన చనిపోయినవారును ఈక్రింది విధముగా నున్నారు —

	ప్లేగుసోకినవారు	అందువలన చనిపోయినవారు
1340 ఫ॥	—	—
1341 ఫ॥	2	2
1342 ఫ॥	7	2
1343 ఫ॥	—	—
1344 ఫ॥	—	—

ప్లేగు పరిశోధనాలయములో 10047 ఎలుకలు (కొత్తకోటనుండి) కి సంబంధించిన ... వులు పరీక్షింపబడినవి కాని వీటిలో ప్లేగు కనిపించ లేదు.

నివేదన మాసమునందు 761116 ఎలుకలు, 190610 బోనులను ఉపయోగించబడి 30316 ... ఎలుకలుని జంతువులు పట్టుకొనబడినవి షహరేవరునెలలో ప్రభుత్వపొలములకు 11 ఎలుకలను, 9 చిట్టెలుకలను, ... 9 ... 4789 ... 43459 ఎలుకలు ... ప్రభుత్వపు ... ఉడ్చిపేయబడినవి

ఈ షహరేవరుతో 11 ఘటన్యాసము ... డినవి

42 ... 3076 ... ఎలుకలను జంతువులు ... 232 ... ప్రభుత్వపు ... పున్యాసము ... బడెను

ఉస్మానాబాదు జిల్లాలో 19 ... 10 మ ... 15 ... 321 ప్లేగుటీకాలు ...

జనులకు హెచ్చరిక

(ప్రభుత్వ ప్రకటనశాఖనుండి)

ఈక్రింది మదరాసులు ... ప్లేగు గల స్థలములుగా తెలుపబడినవి

1. హైదరాబాదు
2. బేరార్ యాకొత్వర
3. మద్రాసు ... ప్రదేశము.

ఆరోగ్యము వైద్యము

రోగులకుండదగు సౌకర్యములు

ఆయుర్వేదము యొక్క అభిప్రాయము

రసాయనచికిత్సకు మూడు ముఖ్యములు (1) శాంతి, సంతోషములతో కూడిన మనస్సు, (2) నియమిత ఆహారము, అభ్యాసములు, (3) శరీరమునుండి మురికి పదార్థములను తొలగించుట.

రసాయనచికిత్స పొందుటకు రోగి ఆరోగ్యాశ్రమములో నుండుట విధియని చరకుని గ్రంథములో వ్రాయబడియున్నది. ఆరోగ్యాశ్రమమందుండవలసిన సౌకర్యము లన్నియును వివరింపబడియున్నవి. రోగినివసించు పటీరము విశాలముగను, యెత్తయిన భూమిమీదను, గాలి వెలుతురులలోను ఉండవలెను. మర్మావసనలు, ధూళి, ధ్వనులు దూరముగ నుండవలెను. రోగి ఒంటరిగ నుండకుండ బంధు మిత్రులతో కలిసియుండవలెను. రసాయనచికిత్స పొందు రోగిప్రక్కను స్త్రీలెవరు నుండకూడదు. ఇతర విషయములను చికిత్సలందు రోగి ప్రక్కను స్త్రీలు నుండుట కభ్యంతరము లేదు. యూరోపు,అమెరికా దేశములందు యిట్టినియమము లేదు. రోగి ప్రక్క నొకపరిచారకు డుండవలెను. అతడు పరిశుభ్రమగు అలవాటులు, తెలివితేటలు కలిగియుండవలెను. మరియు సంగీతము పాడువారును, కథలు చెప్పు వారును, ఉండవలెను. రోగికి కావలసిన ఆహారపదార్థములు విరివిగ సప్లయి చేయబడుచుండవలెను. కావలసినన్ని పాలు సప్లయి చేయుటకు ఆరోగ్యమైన గోవులు దూడలు ఉండవలెను. వీటికాల పరిశుభ్రముగ నుంచబడవలెను.

పైన చెప్పిన నియమములన్నియు చరకసంహితములో వర్ణింపబడి యున్నవి. ప్రస్తుతము మనఆస్పత్రులలో రోగులకొరకు సౌకర్యములు పైని చెప్పిన సౌకర్యములతో నెంతమాత్రము పోటిరావు. రసాయన చికిత్సయందు ఔషధసేవనము ముఖ్యమైనా రోగికి యితర సౌకర్యములు కూడ అంతముఖ్యమైనవి. ఈవిషయమున వనపూర్వులు అవలంబించిన పద్ధతుల నుండి నేటి పాశ్చాత్య వైద్యులు చాల నేర్చుకొనవచ్చును.

ప్రస్తుతము నాగరికత చెందిన పాశ్చాత్యదేశములన్నియును ఆరోగ్యాశ్రమముల నభివృద్ధిచేయుటయందు నొకటికంటె నొకటి ముందంజవేయుచు, యితర దేశములనుండి ధనవంతులగు రోగులను ఆకర్షించుచు, తమదేశముల ఐశ్వర్యవృద్ధి నొనర్చుచున్నవి. మనభారతీయులు ధనవ్యయము నాలోచింపకుండ, విదేశములందు ఆరోగ్యాశ్రమముల కరుగుచుండుట చూచిన మనదేశములో పూర్వు లవలంబించిన రసాయనచికిత్సను పునరుద్ధరింపవలసిన యవసరము స్పష్టపడుచున్నది.

భారతదేశమందు అన్ని శీతోష్ణస్థితులకు తగిన ఆరోగ్యాశ్రమముల నేర్పరచుటకుగల అవకాశములకు లోటులేదు. కాని, యీ విషయమున మనదృక్పథము మారవలసియున్నది. మరియు, ప్రభుత్వసహాయము అవసరమైయున్నది. తగినంత ప్రచారమువల్లనే యీ రెండును సాధ్యపడగలవు.

అంటువ్యాధుల వారనివేదిక

హైదరాబాదు నగరము, పరిసరములు మాత్రము

(ప్రభుత్వప్రకటన శాఖనుండి)

7-9-1935 తో అంతమగు వారమునకు

ప్లేగు

ఈ వారమునందు ఖైరతాబాదులో ముగ్గురికి వ్యాధితగిలి యిద్దరు మరణించిరి. ఈ వారమునందు సరిహద్దు గ్రామములలో ప్లేగు లేనేలేదు. ఖైరతాబాదులో నొకయింటియందు ప్లేగుతగిలి చచ్చిన యెలుక దొరికెను. ఈయిల్లు దీని చుట్టుప్రక్కలయిండ్లు శుభ్రపరచి గంధకపుపొగవేయబడినవి. ఇది తృప్తికరమైన ఫలితము నిచ్చెను. ఎలుకలను బోనులతోను, ఎలుకలతోను పట్టి చంపుచున్నారు. ఎలుక కలుగులు గంధకపు పొగచేసి పూడ్చివేయబడుచున్నవి. ఈవారమునందు 1163 ప్లేగుటీకాలు వేయబడినవి.

మెదడు వెన్నెముక జ్వరము

ఐసొలేషన్ ఆసుపత్రికి మెదడు వెన్నెముక వ్యాధి వారెవరును రాలేదు.

స్ఫోటకము

ఈ వారములో ఐసొలేషన్ ఆసుపత్రికి స్ఫోటక వ్యాధివారెవరును రాలేదు.

కలరా

ఈ వారమునందు కలరా తగిలిన వారెవరును ఐసొలేషన్ ఆసుపత్రిలో చేర్చుకొనబడలేదు.

14 సెప్టంబరు 1935 తో అంతమగు వారము

ప్లేగు — ఈవారమందు ముగ్గురికి ప్లేగు తగిలెను. బేగంబజారు కాచిగూడ గ్రామాలలో ఒకరు చొప్పున మరణించిరి. సరిహద్దు గ్రామాలలో యొకకేసు తగలలేదు.

ఖైరతాబాదులో 2 యిండ్లనుండియు, చేరువు ... గ్రామాలలో 4 యిండ్లనుండియు ప్లేగు తగిలిన యెలుకలు పట్టుకొనబడెను. ఆ యిండ్ల చుట్టుప్రక్కలనుండు యిండ్లన్నియు ఫినైలుతో శుద్ధిచేయబడి గంధకపుపొగ వేయబడి శుభ్రపరచబడినవి.

1354 ప్లేగు టీకాలు వేయబడినవి.

మెదడు వెన్నెముక జ్వరము — ఇది తగిలిన వారొకరు సెంట్రల్ జైలునుండి ఐసొలేషన్ ఆస్పత్రిలో చేర్చుకొనబడిరి.

స్ఫోటకము, కలరా — ఇవి తగిలిన వారెవరుగాని ఐసొలేషన్ ఆస్పత్రిలో చేర్చుకొనబడలేదు.

సహాయతనామా

హైదరాబాదులో ప్లేగువ్యాపించియున్న వీధుల నివాసులు సికింద్రాబాదు పోలీసువారు సహాయతనామాలు చూపించవలయునని విక్టోరియా సవరణమిషను ఇచ్చెను.

నీటిపైని శవము

మీరుఆలం చెరువులో నీటిపైన ఒకశవము తేలుచుండగా చూచి దానినిపట్టుకొని బయటకు తెచ్చిరి. పోలీసు విచారణవలన తేలినసంగతి ఏమనగా అది ౩౦ సంవత్సరముల మనుష్యునిది. వాడు నీటిలోమునిగి చనిపోయెనని శవపరీక్ష చేసినవారు నిర్ధారణచేసినారు.

జిల్లానాజిముల బదిలీలు

ఈక్రింది అదాలతుజిల్లా నాజిములబదిలీలు అయినవి.

౧ మా॥ అస్గరుహుసేను సా॥ నిజామాబాదునుండి నల్లగొండకు.

౨ మా॥ సాదుద్దీనుఖాన్ సా॥ గుల్బర్గానుండి ఘాజారినాజముపై

౩ మా॥ మీరుమస్తఫాఅలీఖాన్ సా॥ ఘాజారిబల్దానుండి గుల్బర్గాకు

మద్రాసు వైద్యకళాశాలల్లో

ఈ కళాశాల విద్యార్థులకు 23 అజూరు 1344 ఫ నాడు సాయంత్రమునవికోరియా హోటలులో వీరికి డాక్టరు మిసెస్ వాట్సుగారు విందుచేసిరి. దీనికి ఉస్మానియా వైద్యకశాలయొక్క తుదిసంవత్సర విద్యార్థులు కూడ ఆహ్వానించబడిరి.

మ ఘ వ. ప్రభువుగారి జన్మోత్సవము

24 అబాను 1344 నాడు మహాఘనతవహించిన ప్రభువుగారి జన్మోత్సవములు ఎల్లయెడల జరిగినవి. స్థానికపత్రికలు ప్రభువుగారి సభినందించుచు ప్రధానవ్యాసములు వ్రాసినవి.

(౧౦-వ పేజీ తరువాయి)

తెచ్చిపెట్టుకొన్నాడని కలవరపెట్టెను. ముఖ్యముగా ఫ్రాన్సుకు భయమేమనగా జర్మనీ అంతశక్తి బలముతో నుండుట యెన్నటికైనను తన సరిహద్దులకు మోసమే యనుచు. ఫ్రాన్సు పెద్దలగోల చేసెను. జాతిసమితిలో యీ సమస్యను పరిష్కారము చేయు నంతవరకు వదలలేదు. జర్మనీ ఆత్మరక్షణార్థము అవసరమైనంతవరకే ఆయుధముల ను పెంచుకొనుచున్నదనియు, యితర దేశముల తో పోల్చిచూచిన జర్మనీ ఆయుధబలము చాలతక్కువనియు హిట్లరు నిర్భయముగా జవాబిచ్చెను. ఫ్రాన్సుకిది సంతృప్తి కలిగించకపోగా, జాతిసమితి నిర్బంధనము నుండి విముక్తుడగుటకు జాతిసభ్యత్వమునకు రాజీనామా గూడ నిచ్చెను.

ఇంత దూరము యింత కష్టపడినందుకు హిట్లరు సాధించదలచుకొనినదేమైనను సాధించినాడా? లేదేమి? హిట్లరు మొదట తలపెట్టినది జర్మనీ రాజ్య విస్తరణము. దాని మొదటి మెట్టు సార్ సమస్యా పరిష్కారములో దొరకబడినది. ఈసార్ అను ప్రదేశము మంచి బొగ్గుగను లుండు చోటు. ఇక్కడ గ్లాసు పరిశ్రమ మొదలగు అనేక పరిశ్రమలకు అనుకూలములున్నవి. ఈసార్ రాష్ట్రము గత మహాసంగ్రామా నంతరము నానాజాతులచే నంగీకరించబడిన వర్సెయిల్సు సంధిచే ఫ్రాన్సు రక్షణముక్రింద 15 సంవత్సరముల కాలము అనగా 1935 వరకు ఉండుటకు నిర్ణయించబడెను. దానితర్వాత ఆరాష్ట్రము జర్మనిలో చేరదలచునో, ఫ్రాన్సులో చేరదలచునో, ఆరాష్ట్ర ప్రజలందరి ఓట్లు గైకొని అధిక సంఖ్యాకోట్లు యెట్లున్న అట్లు చేయుటకు నిర్ణయించబడి యుండెను. ఈ 1935 వ సంవత్సర ప్రారంభమునకు ముందుగనుండియే హిట్లరు ఆసారును తన జర్మనీకి సంపాదించుటకై గట్టి ప్రచారము గావించెను. అనేక దేశములవారు, ముఖ్యముగా ఫ్రెంచివారు జర్మనీ ప్రచారమున పక్షపాతము జరుగునని గగ్గోలు పెట్టినప్పటికి హిట్లరు ప్రచారము చాలభాగము పూర్తియయ్యెను. తుకకు సారురాష్ట్రము జర్మనిలో చేరినది. ఫ్రాన్సుకు మరియొక దెబ్బ.

హిట్లరు ఆస్ట్రియా వ్యవహారములలో కూడ వేలుపెట్టినాడు. ఈ ఆస్ట్రియా చారిత్రికముగ చిరకాలము జర్మనీ క్రిందయుండెను. అది ఛిన్నభిన్నమై మరల పలుమారులు అనేక యితరరాజ్యములలో కలుపుకొనబడుచుండెను. తుకకు 1919లో జరిగిన సెయింటు జర్మైయిన్ సంధిచే అది స్వతంత్రరాజ్యము చేయబడెను. ఈ ఆస్ట్రియా జర్మనీకి శక్తినయున అనుకొనియున్నది. ఆస్ట్రియాను జర్మనీలో కలుపుకొనుటకై హిట్లరు సమయముగూడుచున్నట్లు పలువురు తెలిపినవారు. అనుకొనుచున్నారు. ఆస్ట్రియా యందు స్వవసాయము తక్కువ. కావున ఆస్ట్రియా జర్మనీతో చేస్సుకొనుదీనిచో జర్మనీసామ్రాజ్యము విస్తరించుటయేగాక వ్యాపారసౌకర్యముగ జర్మనీ స్వతంత్రముగ నుండగలదు. అది [illegible] క్రింద ముసోలీని నియంత పరిపాలన [illegible] ఆ [illegible] ఇప్పటికిని అన్ని నాజీపక్షీయులను ఆస్ట్రియాలో అధికారము నకు దప్పించుటకై హిట్లరు ఆస్ట్రియా ప్రభుత్వమునకును సోషలిస్టుల [illegible] దినవారి కెక్కినాడు. ఆస్ట్రియా ప్రభుత్వము నిరంకుశపథమునకు ఒప్పుటచే సోషలిస్టులు నిరంకుశత్వమును సహించనివారగుటచే తిరుగబడిరి అని లోకులనుకొనుచున్నను చేసినాడు. నిజముగ గతసంవత్సరమందు ఆస్ట్రియాలో జరిగిన ఆ అల్లరులు, డాల్ఫసు హత్యకు కారణమైన ఆ అల్లరులు హిట్లరుగారి పన్నాగ మనియే ఆ దేశముల అనుమానించిరి.

అట్లయిననేమి హిట్లరు కోరిక యిప్పుడు ప్రపంచమంతటి అన్ని దేశముల నోళ్లను వాగించుచున్న ఇటలీ అబిసీనియాల వివాదముగూర్చి జర్మనీనుండి ఏజెన్సీ ప్రారంభమైనను తెలుపదగుటలేదని యొకరికి అనుమానమెచ్చినది [illegible] కలుగకుండ [illegible] దీనిని వాస్తవము శ్రేష్ఠ చూడగా హిట్లరు యూరోపులో ముసోలినీ జర్మనీకి గొప్ప [illegible] లాభములకు యిటలీ అబిసీనియా వివాదమునుగూర్చి యేదో ఆశ్చర్యము యెప్పటికైనను అనుమానము కల్గించి

తన ఉద్దేశ్యసాధనకు విఘాతము కలిగించుకొనుటకన్న అవివేకముండదని ఆతడు తలచినట్లు కనబడుచున్నది హిట్లరు దృష్టి ఆస్ట్రియాపైనున్నది. ఆస్ట్రియాలో హిట్లరు జయమునకు ముసోలినియే అటంకము. ముసోలాని అబిసీనియాతోటి యుద్ధములో చిక్కుకొనినచో హిట్లరు పంటపండినట్లే. హిట్లరును అప్పుడు ఆస్ట్రియాలో యెదుర్కొనుటకు అన్యకార్యవ్యాపృతుడైన ముసోలిని యిప్పటియంత సమర్థుడు కాజాలడు. సమకాలీన పరిస్థితులను గమనించుచున్న అనేకులు యిదే అనుమానించుచున్నారు. ఈవిధముగ జర్మనీవారు హెచ్చునేమోయని ఫ్రాన్సు దేశపు గూఢచారులు వందలకొలదిమంది ఎప్పటికప్పుడు యథార్థ పరిస్థితులను గమనించుటకై జర్మనీలో తిరుగుచున్నారట.

ఇటీవల ఒక వారము క్రిందట హిట్లరు మెమెల్ రాష్ట్రవిషయమై గావించిన ఒక సంగ్రహప్రకటన యీ అనుమానమును బలపరచుచున్నది. ఈప్రకటన యిటలీ అబిసీనియా వివాదములో జర్మనీకి యెంతమాత్రము జోక్యములేదని ప్రకటించిన సందర్భమునందే "కాని" అని మెలికపెట్టి చేయబడినది. ఈ మెమెల్ రాష్ట్రము వర్సెయిల్సు సంధిచే జర్మనీనుండి జారి ఫ్రాంసు క్రిందికి వచ్చెను. కాని 1923 లో లైథూనియను దానిని జయించి రము లైథూనియాలో చేర్చుకొనిరి. లైథూనియా ప్రభుత్వము రష్యా జాతీయమైనది. ఈ లైథూనియా కు పడమటనే అనుకొని జర్మనీయున్నది. దక్షిణ పడమరలగా ఆస్ట్రియాగలదు. లైథూనియాలో మెమెల్ రాష్ట్రీయులు బానిసల నుంచు కొనుచున్న తమకు చాలకష్టము కలిగించుచున్నదని హిట్లరు చెప్పుటయేగాక, జర్మనీ అట్టి బాధ నిక యెంతమాత్రము సహించజాలదని చెప్పినాడు ఆ బాధ యేమిటో తెలియుటలేదు. కాని హిట్లరు యీసాకుతో మెమెలుపై దాడిసల్పుటకు యత్నించుచున్నాడని తెలియును. మెమెల్ సాకుతో మోసగించి తిన్నగా ఆస్ట్రియాపైకూడ పడునేమో యెవరికెరుక!

ఈ అనుమానమును దృఢపరచనొక వార్త యునైటెడ్ ప్రెస్ ఏజన్సీకి విమానములో వచ్చినది. అదియేమన ఆస్ట్రియాలో యిప్పుడుండు ప్రభుత్వమును ఉచ్చాసనచేసి క్రొత్తప్రభుత్వమును స్థాపించుటకు పన్నాగము పన్నబడుచున్నదట. ఈ పన్నాగమును సాధించు పనిని హిట్లరు మెర్ సాక్ పేపర్ గారికి అప్పగించినారు. ఒకటిరెండు వారాల క్రిందట హిట్లరుగారు ఉచ్చాసన చేయదలచుచున్న మంత్రులనుకొందరని పేపర్ గారు కలిసి మాట్లాడిరట. పేపర్ గారు అప్పుడు కొన్ని సంగతులను యిప్పుడు ఆస్ట్రియా శాస్త్రులుగా నున్నవారికి తెలిపిరట. ఆ సంగతులేమన ఆస్ట్రియాలో జర్మనులు ప్రచారము చేయుటను, సేవలనిర్మించుటను సహించవలెననునదొకటి, క్రొత్తమంత్రివర్గము ఏర్పరచులోగా జర్మనీకి అగ్రహము కలిగించు వస్తువు చేయనీగాని చేయకుండుట. ఈ సంగతులను యిప్పటి శాస్త్రులను అంగీకరించుచో జర్మనీ ప్రభుత్వము ఆస్ట్రియా నాజీల లక్ష్యాలాగవులను నిరోధించగలదని పేపర్ గారు అనిపెట్టిరి. క్రొత్తప్రభుత్వము అధికారమునకు వచ్చిన పి

[illegible]ట హిట్లరు ఆస్ట్రియా వారిని మాత్రమ ప్రభుత్వమునకు తోడ్పడవలసినదని అడిగియున్నట్లు. ఈసంగతులకు ఒప్పుకొననిచో వివిధ రాష్ట్రముల గవర్నర్లు మిరాయాజన్ [illegible] పదవులు చేసెదనని పేపర్ గారికి తోడుగా వచ్చిన రెహారల్ గారు బెదిరించిరట. రెహారల్ గారు కూడ ఒక రాష్ట్రపు గవర్నరే. మరియుండిన అప్పర్ ఆస్ట్రియాఅను రాష్ట్రపుగవర్నరగు గ్లీస్నర్ గారినికూడ బట్టలో వేసికొనగలిగినాడు. ఈ యిందువలనే క్రొత్తప్రభుత్వములో నాయకత్వపదవి యివ్వదలచినాడు. ఈ చెప్పిన బెదిరింపులముఖ్య అసలే భార్యాకీ యోగముచే ధైర్యము గోల్పోయిన యిప్పటి శాస్త్రులు కన్నీళ్లు పెట్టుకొని లేచిపోయిరట. ఏదియేమైనను జర్మనీ తరపున యిప్పుడు ఆస్ట్రియాలో బహిరంగముగ ప్రచారము జరుగుచున్నదట దీని యర్థమంతయు హిట్లరు ఆస్ట్రియాను జర్మనీలో కలుపుకొనవలచుచున్నాడనియు, దానికై పునాదిని యిటలీ అబిసీనియా యుద్ధమునకుముందే వేయుచున్నాడనియు అనుకొన్నవారియుండియుండును. ఎప్పటికైనను యిది జరిగివచ్చునని భయపడియే ముసోలాని యిటీవలనే హిట్లరును తనయొద్ద సుముఖుని జేసికొనయత్నించినప్పుడు ప్రధాన నగరమునకు పిలిపించి గౌరవించెను. కాని హిట్లరా ముసోలాని బుట్టలో పడువాడు!

వి. పు.

మాలు అధికారులు

౧ంరోజులు యిలాకాలో బైయిదిపోయి యుండిన ఈ క్రిందిఅధికారులు ఆగష్టు నెల ఆఖరున వాపసు రాగలరు. తరువాత వారు ఈ క్రిందిప్రాంతములలో ఉంచబడెదరు. ఇట్లని సదరుల్ మోహాము మాలుగారు ఆజ్ఞాపించియున్నారు —

౧. తా॥ మిర్జాపూ॥ మెహదీపా॥
మద్వంతా॥ మాలూరాలారు పైన.
౨. రామచంద్ర నాయకుగారు

[illegible] మిర్యాలగూడెము డి. నూ కైన
౩. ఇవాయత హులేత్ ఖాన్ సా॥
[illegible] తహశీల్దారువైన
౪. తా. నసీరహముద్ ఖాన్ సా॥
[illegible]
౫. మీరు నజాబ్ అలీసా॥
[illegible]

ఆంధ్రులకు

౩౦ లక్షల నిజాం రాష్ట్రాంధ్రుల అభివృద్ధికి ముఖ్యసాధనము? గోలకొండ పత్రిక పోషణము.

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN

The First Telugu Bi-Weekly in Andhra Desa and the only Telugu Newspaper for H E H The Nizams Dominions

వర్తకులకు

నిజాంరాష్ట్రపు ఎనిమిది జిల్లాలలోని ఆంధ్రుల లో మీవర్తకవృద్ధికి సాధనము? గోలకొండ పత్రికలో ప్రకటనము.

Vol. 10. | Thursday 3—10—1935 | No. 41.



ముసోలిని, ఇటలీ డిక్టేటర్

ఉడుకు హిట్లరు పొంచియున్న పిల్లి

ఇటలీ అబిసీనియా వివాదములో నోరు మూసికొని యుండుట

జర్మనీయొక్క ఛాన్సెలరున్న, వాస్తవములో జర్మనీ ప్రభుత్వమందు సర్వాధికారముగలిగి దానిని సంపూర్ణముగ ఉపయోగించుచున్న నియంతయునగు హెర్ హిట్లరు తాను నాజీపక్ష నాయకుడుగ ప్రభుత్వరథపు పగ్గములను పట్టినదిమొదలు తన చర్యలచే ప్రపంచదృష్టిని అధికముగ నాకర్షించియున్నాడు. అతడు తన దృష్టియందు ప్రచండమైన గురిగా నుంచుకొనినది జర్మనీ పతిత గౌరవముయొక్క పునరుద్ధరణము. గత ఐరోపా మహా సంగ్రామము జర్మనీకి గొప్ప అవమానములో ముగిసిన సంగతి అందరును యెరిగినదే యుండును. నానాదేశములును గావించుకొనిన వర్సైయిల్సు సంధిచే జర్మనీకి అంతకు పూర్వము అనేక రాజ్యములపై యుండిన ప్రభుత్వాధికారము తీసివేయబడెను. ఆరాజ్యములు స్వతంత్ర రాజ్యములు గావించబడెను. స్వపరిపాలనమునకు తగిన యూమనులేని ప్రభుత్వములు బ్రిటను, ఫ్రాన్సు మున్నగు గొప్పరాజ్యముల రక్షణకు అప్పగించబడెను. ఇవంతయు చాలక జర్మనీ మరియొకసారి తలయెత్తకుండునట్లు జర్మనీ ఆయుధ నిర్మాణపు హక్కునకు అన్ని ప్రక్కలను సంకోచము కలిగించు హద్దు లేర్పరుపబడెను. హిట్లరు జర్మనీ దేశనాయకులలో నొకడై యీస్థితిని యింకమాత్రము సహించలేకుండెను.

కాబట్టి హిట్లరు యిప్పటికి రెండున్నరయేండ్లక్రిందట జరిగిన జర్మనీదేశపు యెన్నికలలో తాను యేపక్షమునకు నాయకుడో ఆ నాజీపక్షము విజయమందునట్లు తీవ్ర ప్రచారము గావించి తుదకు గెలిచెను. ఈ గెలుపు అతనిని కన్న గానని వానిని గావించలేదు. మనము సాధారణముగ పార్లమెంటరీ పరిపాలనా విధానము (అనగా ప్రజలలో శాసన నిర్ణీతములైన తరగతులవారిచే యెన్నుకొనబడిన ప్రతినిధుల సభా నేరమై ఒక పార్లమెంటు లేక శాసన సభయగును. అప్పుడందు అనేక రాజకీయపక్షములచే సూచింపబడినవారు ప్రజా ప్రతినిధులగ విజయము పొందవచ్చి యుండవచ్చును. ఇట్టి ప్రతినిధులలో యెక్కువమంది యే రాజకీయపక్షమును జూచి యెన్నుకొనబడిరో ఆరాజకీయ పక్షనాయకుడగు శాసన సభా సభ్యుడును, అతడు ఏరంచుకొను మరికొందరును చేరి ఒక మంత్రివర్గమై పరిపాలన చేయుచో అట్టి పరిపాలనా పద్ధతి పార్లమెంటరీ పద్ధతి యనబడును) అను పరిపాలనా పద్ధతి బ్రిటను దేశమందువలె సాఫీగా నడచుటకు జర్మనీలో తక్కిన యూరోపు ఖండాంతర్గత దేశములందువలెనే గొప్ప ఆటంకము గలదు. ఏమి ఆ ఆటంకమందురా, రాజకీయ పక్షముల సంఖ్యాధిక్యమే. బ్రిటనులో కన్సర్వేటివు, లిబరల్, లేబర్ అను మూడుపక్షములే. లేబరు పక్షము క్రొత్తది. మొదటినుండియు చిరకాలము రెండేపక్షములుండినవి. అందువలన బ్రిటనులో అధిక సంఖ్యాక శాసన సభ్యాసనములుగల రాజకీయ పక్షమొకటియున్నచో దానిని యెదిరించుట కష్టమగును. ఐరోపా ఖండాంతర్గత దేశముల లో నట్లుకాదు. కొన్నికొన్ని దేశములలో 11-12 రాజకీయ పక్షములుగలవు. అట్టి దేశములలో జర్మనియొకటి. శాసన సభలో యిన్నిపక్షములుండి ప్రతిపక్షము లన్నప్పుడు అధిక సంఖ్యాక ప్రతినిధులుగల ఒకపక్షము మంత్రివర్గ మేర్పడినను కొంతసేపు. తక్కిన యే నాలుగైదు పక్షము లొకటిగ చేరినను ఆ మంత్రివర్గమును పది నిమిషములలో నోడించవచ్చును. ఈ కారణము చేతనే జర్మనీ ఫ్రాన్సుల యందు మంత్రివర్గముల స్థిరత్వము చాలతక్కువ. ఒక మంత్రివర్గ మోడినచో దానితర్వాత క్రొత్త మంత్రివర్గము స్థిరమైనది యేర్పడునప్పటికి అయిదారు రోజులో అయిదారు మంత్రివర్గములేర్పడి భగ్నములగుచుండుట మనము పత్రికలలో చూచుచునే యుందుము. హిట్లరుకు ముందు ఒకటిరెండు నెలలలోపల అట్టిమార్పులనేకములు జరిగినవి. హిట్లరు తాను తననాయకత్వమున సాధింపదలచిన జర్మనీ ప్రాచీన గౌరవోద్ధరణకు యీ చెప్పిన పరిస్థితి గొప్ప ఆటంకమని స్పష్టముగ గ్రహించెను. తాను పనిప్రారంభించిన యందునాటికి యితర రాజకీయ పక్షములు ఒకటై తనను తనపక్షమును పదభ్రష్టమొనరించునో తాను చేయునదేమి? కాబట్టి మొదట హిట్లరు తన అధికారమును స్థిరముచేసికొనుటకు ప్రారంభించెను. అదెట్లు?

జర్మనీలో అధికారమందుండు ప్రభుత్వముల స్థిరత్వమునకు భంగకరములగు ప్రబల కారణము రాజకీయపక్షముల సంఖ్య యెక్కువగా నుండుటయని యిదివరకే చెప్పియుంటినిగదా! మనహిట్లరు వాటి సంఖ్యను తగ్గించుటతో మాత్రమాగక యితరపక్షము లసలే ఉన్నచో యెప్పటికైనను ముప్పేగదాయని అనుమానించి సాంతము యితరపక్షములను అణగారిక్రింద అణచిపెట్టుటకు యెన్ని ప్రయత్నములు చేయవచ్చునో అన్ని ప్రయత్నములను చేసి విజయముగాంచెను. నేటికాలమున పాశ్చాత్యదేశములయందు మనము గమనించదగిన ఒక విశేషమేమన, అక్కడప్రతి రాజకీయ పక్షమునకును దానితరఫున జనులలో ప్రచారము చేయుటకు ఒకపత్రికయుండును. హిట్లరు చేసినదేమనగా ప్రతిపత్రికయందును ముద్రించు విషయములను ముద్రణకుముందు పరిశీలించి, నాజీ ప్రభుత్వ దృష్టియందు ఆక్షేపణీయములైన అంశములున్నచో తీసివేయించి, యితర విషయముల ననుకూలముగ నుండునట్లు సంస్కరించుటకు ఒకొక్కఅధికారి నేర్పరచెను. ఈ అధికారులందరిని నాజీపక్షానుచరులనే యెన్నుకొనెను. క్రమక్రమముగా జర్మనీలో నుండు ప్రభుత్వోద్యోగములనుండి నాజీపక్షేతరులను తీసివేయుచు, ఆస్థానములందు నాజీపక్షీయులను యేర్పాటుచేసెను. ఆయుధధారణ విషయములోను నాజీపక్షీయేతరులకు అన్నిటిని ఆటంకములనేర్పరచెను. ఒకప్రక్క యింతతీక్ష్ణము గపని చేసినను యింకొకవంక వ్యవసాయకులకును, కూలినాలిచేసికొని జీవించువారికిని సంతృప్తిగలిగించుటకు శాసనములనుజేసెను. ఏలయన యీవ్యవసాయకులును కార్మికులును జనులలో అధిక సంఖ్యాకులుగదా! వారియందు అతృప్తిగలిగినచో దానినితోడు గావించుకొని నాజీపక్షేతరపక్షములు హిట్లరు పక్షమునకు యెదురులేగి అల్లకల్లోలము గావించవచ్చును. కావున చాలవిశేకముతో హిట్లరు సామాన్యముగ ప్రజలు అనువారికి గట్టిలాభము చేయగల్గినను చేయలేకున్నను ఆర్థికముగ వారి సంతృప్తిని కాపాడుటకు జాగుచేయలేదు. ఇట్టి సామాన్యజనులకు రాజకీయపక్షములనిన అంతి పట్టుదలయుండదు. వారికి ఆర్థిక విషయములే ప్రధానములు. ఇది హిట్లరు బాగుగా గమనించెను.

జర్మనీలో యూదులకు గొప్పగొప్ప ఉద్యోగములుగలవు. యూదులకు జర్మనీయందు జర్మనీయులకుండునంత అభిమానముండునని భ్రాంతియేమి? యూదుల విశ్వభ్రాతృత్వ దృష్టి దీనికి తెలుపును. కనుకహిట్లరు తన తీక్ష్ణదేశాభిమానమునుబట్టి (అనగా జర్మనీకి సహాయకరముకైనను దుర్మార్గముకైనను ప్రాముఖ్యత సంపాదించవలెనను పట్టుదలకు) యూదులను కంటకులుగభావించి వారిని ప్రభుత్వోద్యోగములనుండి తీసివేయుటయేగాక వారు జర్మనీలోనుండకుండ లేచిపోవుటకు ప్రతికూల్య అనేక కష్టములనుపెట్టెను. యూదులు చిరకాలమునుండి జర్మనీయులతో సంబంధబాంధవ్యములు చేయుచున్నవారు. జర్మనీయుల రక్తము యూదులరక్తముతో కలసినచో వారి దేశాభిమానము క్షీణించునని తలచి యిటీవలనే హిట్లరు తనప్రభుత్వముచె జర్మనీయులకును యూదులకును వివాహములను నిషేధింప జేసినాడు. జర్మనీయులనగా హిట్లరుయొక్క అర్థము నాజీలనియే.

ఇట్లు హిట్లరు తననాజీపక్షముక్రింద యితరపక్షములను, కార్మికులను అణగద్రొక్కి తనఅధికారము స్థిరపడుచున్నప్పుడు జర్మనీయుక్కసేనలను హెచ్చించ ప్రారంభించెను. ప్రభుత్వశక్తికి ఒకఅంగము సేనలేకదా! సేనలు తనకు విశ్వాసపాత్రముగ నుండుటకై నాజీల మతప్పు యితరులను అందులో చేర్చుకొనలేదు. సేనలతర్వాత యుద్ధములకు ఉపకరించుఆయుధములనుగూడ హెచ్చించవలెనని. ఇది జర్మనీని అనుకొనియున్న ఫ్రాన్సుదేశమును, మరియితరతయు యింకొక మహాసంగ్రామమును



హెర్ హిట్లర్, జర్మనీ ఛాన్సెలర్

[ఇంకా వున్నది.]

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad. Editor, K. Balakrishna Reddy.